
AL - HILAL

నెలవంక

మాస పత్రిక

Vol 7, Issue: 53 March - 2011

مجلة الهلال (باللغة التلغوية) - ملحق مجلة البشرى



సమైక్యతకు సప్త సూత్రాలు

3 సమస్యకు ఖుర్ఆన్ మరియు హదీసుల వెలుగులో పండితులు చూపించే పరిష్కారాన్ని అందరూ గౌరవించాలి.

2 సర్వావస్థల్లోనూ దైవ భక్తి, నరక భీతి, స్వర్గ ప్రీతి కలిగి ఉండాలి

7 తన కోసం ఇష్టపడే దాన్నే తన సోదరుల కోసం సయితం ఇష్టపడాలి.

4 వ్యక్తుల బలహీనతల్నే కాకుండా బలగాలను గుర్తించగలగాలి. తరచూ పరస్పరం సలహా సంప్రదింపులు, సమీక్షలు చేసుకుంటుండాలి.

1 ఆశయం ఉత్తమంగా, ఆలోచన పవిత్రంగా, ఆచరణ అద్భుతంగా ఉండాలి

6 జరిల సమస్యలను సయితం సులభంగా పరిష్కరించ గలిగే నైపుణ్యంతోపాటే కార్య దక్షతా దీక్షతలు కలిగి ఉండాలి.


5 క్షమ, పరోపకారం, త్యాగం సహిష్ణుత, సమరసం, సాత్వికత, శ్రేయోకామన అలవర్చుకోవాలి

"అల్లాహ్ త్రాడును అందరూ కలిసి గట్టిగా పట్టుకోండి. విభేదాల్లో పడి చీలిపోకండి".

IPC
لجنة التعريف بالإسلام
ISLAM PRESENTATION COMMITTEE
جمعية النجاة الخيرية

ఉచితం

telgo.indd 1 3/2/11 11:38 AM



అల్లాహ్ వడ్డీని కరింపజేస్తాడు దానధర్మాలను పెంచుతాడు

"విశ్వసించినవారలారా! అల్లాహ్‌కు భయపడండి. మీరు నికార్సయిన విశ్వాసులే అయినట్లయితే మిగిలి ఉన్న వడ్డీని విడిచి పెట్టండి. ఒకవేళ మీరు గనక అలా చేయనట్లయితే అల్లాహ్ మరియు ఆయన ప్రవక్తతో యుద్ధానికి సిద్ధంకండి. ఒకవేళ మీరు పశ్చాత్తాపం చెందితే మీ అసలు సొమ్ము మీకే ఉంటుంది. మీరూ ఒకరికి అన్యాయం చేయకూడదు. మీకు కూడా అన్యాయం జరగకూడదు. ఒకవేళ రుణగ్రస్తుడు ఇబ్బందుల్లో ఉంటే అతని పరిస్థితి మెరుగుపడే వరకూ అతనికి గడువు ఇవ్వాలి. లేదా మన్నించి దానంగా వదలి పెట్టండి. మీరే గనక తెలుసుకోగలిగితే ఇది మీ కొరకు శ్రేయోదాయకం". (దివ్య ఖుర్‌ఆన్- 2 : 278, 280)

telgo.indd 2 3/2/11 11:38 AM

సామాజిక, సాంస్కృతిక, సందేశాత్మక మాస పత్రిక

నెలవంక

(AL-HILAL MONTHLY)

Vol 7, ISSUE: 53
MARCH 2011

CHIEF PATRON
Muhammad Ismail Ansari

GENERAL SUPERVISION
Khalid Al-Sab'a

EDITOR
Syed Abdus Salam Omeri

EDITORIAL BOARD
Sk. Habeebur Rahman Jamaee
Sk. Abdus Salam Omeri
Sk. Muhammad Bilal
Tahera Begum

PHONE
Syed Abdus Salam Omeri
97248933

FAX
22400057

P.O.BOX: 1613
SAFAT-13017, KUWAIT

PUBLISHED BY
IPC
Islam Presentation Committee
Kuwait
www.ipc.org.kw

DESIGN
Nader Belal

مؤسسة زخرف للدعاية والإعلان
Zukhruf Advertising Agency
www.zukhruf.net
Tel. 99993072

ఈ సంచికలో....

సేవల్ని గుర్తించండి 2
మీరైతే ఏం చేస్తారు? 3
నేను ఇబ్రాహీమ్ ప్రార్థనా ఫలాన్ని... 4
మనసా! అతిగా ఆశ పడకే!! 6
పడతి ప్రగతి పథంలో పరదా.. 8
సత్యోపదేశంలో సిద్ధహస్తులు... 10
ఇస్లాం శిక్షణ 12
కవితా కుసుమాలు 13
ద్వితీయ ఖలీపా ఉమర్ (ర) 14
ఐపిసి వార్తలు 16
ధర్మ సేవ మనందరి బాధ్యత 17
నెలనెలా వెన్నెల 18
నేటిబాలలే రేపటి పౌరులు 19



قدر جهود الآخرين (كلمة العدد) ◄ أنا ثمرة دعوة أبي إبراهيم و بشارة عيسى (عليهما السلام) إياكم والحسد... (مهتدي) ◄ أختي المسلمة! من أمرك بالحجاب؟ ◄ أساليب التربية النبوية خذ عقيدتك من الكتاب والسنة ◄ الباقيات الصالحات (مهتدية) ◄ أنت أم الأجيال (نشيد) سيرة سيدنا عمر رضي الله عنه ◄ أخبار اللجنة ◄ كلنا دعاة ◄ ذكرياتي مع هلال ◄ روضة الأطفال

దృక్పథం

సేవల్ని గుర్తించండి

దేహంలోని అవయవాలన్నీ సమావేశమై "ఎవరి సేవలు గొప్పవో తేల్చుకుందాం" అనుకున్నాయట! చేతులు, నోరు, కాళ్ళు కళ్ళు, చెవులు – దేనికవే గొప్పవని చెప్పుకున్నాయి. ఇలా అవి విభేదించుకుంటూ ఉండగా వాటికి మెరుపు లాంటి ఒక ఆలోచన తట్టింది. మనలో మనం ఎవరు గొప్ప అని వాగ్వివాదం అనవసరమైనది. నిజంగా మనమందరం కష్ట పడుతున్నాం. అయితే; ఈ 'పొట్ట గాడు'ండాడే వీడే మా శ్రమనంతా తిని హాయిగా పడుకుంటున్నాడు. కనుక ఈ బొజ్జ నాయాలకి ఆహారం అందకుండా చేయాలని సమ్మె చేశాయట!! నాలుగు రోజులు గడిచాయో లేదో కళ్ళు బైర్లు క్రమ్ముతున్నాయి. కాళ్ళు అధీనంలో లేవు. చూపు మందగిస్తూ ఉంది. చేతులు పని చేయడం లేదు. అప్పుడు 'పొట్ట' కల్పించు కుని – "నాయనల్లారా! మీరంతా సంపాదించి పెడుతుంటే నేనేదో ఊరకే కూర్చుని తింటున్నట్లు ఎద్దేవ చేశారే; ఇప్పుడే మయ్యింది? నేను ఆరగించిన ఆహారాన్ని రక్తంగా మార్చి తిరిగి మీకే కదా అందిస్తున్నది... ఇలాంటి పిచ్చి వాదనలు మాని ప్రతి ఒక్కరూ ఇంకొకరి సేవల్ని గుర్తించి గౌరవించండి" అని మందిలించిందట!!!

స్వాభిమాన ధనుల్లారా! పండిత మహాశయుల్లారా! ఇలా శరీరంలోని అవయవాల మధ్య కొట్లాటలు జరిగి, నేనెక్కువంటే, నేను గొప్ప అనే 'సిగపట్లు' వాస్తవంలో ఎప్పుడూ జరగవు. శరీరంలో వేటి పని అవి చేసుకుంటూ పోతాయి అంతే. శరీరం మొత్తం బాగుండాలంటే అది చాలా అవసరం. అలాగే ముస్లిం సమాజం సస్యశ్యామలంగా నిండు నూరేళ్ళ వర్ధిల్లాలంటే ఈ విధమైనటువంటి సమసర భావం, సోదర భావం తప్పని సరి. దీని ఆవశ్యకతను తెలియజేస్తూ ప్రవక్త (స) చెప్పిన మాట ఈ సందర్భంగా స్మరణీయం. ఆయన ఇలా అన్నారు:

"విశ్వాసులు పరస్పరం అభిమానించుకోవడంలో, కనికరించుకోవడంలో, ప్రేమావాత్సల్యాలతో మెలగటంలో ఒక దేహం లాంటి వారు. దేహంలోని ఒక అవయవానికి బాధకలిగినప్పుడు మొత్తం శరీరం బాధతో, జబ్బుతో మూలుగుతుంది". (బుఖారీ, ముస్లిం)

'నేను గొప్ప' అన్న ఆలోచన ఒక బలహీన క్షణంలో ఏర్పడే భావం. ఇటువంటి భావాలు ప్రతి మనిషినీ ఎదుటి మనిషికి ప్రత్యర్థిగా, పోటీదారునిగా నిలబెడతాయి. ఫలితంగా రాగద్వేషాలు రాజుకొని, అసూయావేశాలు రగులుకొని మానవ సమాజం నిప్పు కుంపటిగా మారుతుంది. దీనికి భిన్నంగా మనిషి విశాల దృష్టిని, సుహృద్భావాన్ని, సహిష్ణుతను అలవర్చుకుంటే, తన అభిప్రాయానికి, తన స్వప్రయోజనానికే అగ్ర తాంబూలం అనే బదులు, ఎదుటి వారికి ప్రాధాన్యతనిస్తే, ఒకరి ప్రాణాలు కాపాడేందుకు, ముగ్గురు ప్రాణాలు అర్పించేంతటి త్యాగభావన అతనిలో చోటు చేసుకుంటే పాక్షికమైన భేదాభిప్రాయాలు వాటంతట అవే సమసిపోతాయి. అలాంటి సౌహార్ద వాతావరణం నెలకొంటే సమాజం ఐకమత్యం, సోదరత్వం, ప్రేమ, అనురాగం, అనుబంధం, శాంతి, శ్రేయాలకు ఆలవాలంగా అలరారుతుంది. అభిప్రాయభేదం లేకుండా, విభేదించే హక్కుని హరించి ఐకమత్యంగా ఉండటం కాదు గొప్ప; పాక్షికమైన అభిప్రాయ భేదాలు ఉండి కూడా అంతిమంగా ఐకమత్యాన్ని సాధించుకోవడం – అదే నిజమైన సాఫల్యం. ఈ విషయం మీదే ఖుర్‌ఆన్ నొక్కి పెడుతుంది.

"మీరందరూ అల్లాహ్‌కూ, ఆయన ప్రవక్తకూ విధేయులై ఉండండి. పరస్పరం గొడవ పడకండి. అలా గనక చేస్తే (గొడవపడ్డారంటే) మీరు పిరికి వారై పోతారు. మీ శక్తిమొత్తం నిర్వీర్యమవుతుంది. అందుకే ఓర్పు సహనాలు కలిగి ఉండండి. నిజంగా సహన స్థయిర్యాలు కనబర్చే వారికి అల్లాహ్ తోడుగా ఉంటాడు". (అల్ అన్ఫాల్: 46)

ఒకరు మనతో కఠినంగా ప్రవర్తించినప్పటికీ, విభేదించినప్పటికీ మనం మాత్రం మూర్తీభవించిన మృదుత్వంలా మెలగాలి. మృదుత్వం వల్ల బద్ధ శత్రువు సయితం ప్రాణ మిత్రుడు కాగలడు. అదే కాఠిన్యం, కరకుదనం వల్ల జనులు బెదిరిపోతారు, చెదిరిపోతారు. దగ్గరకు రావలసింది పోయి దూరమైపోతారు. **"ఈ ఉమ్మత్‌లోని తరువాతి వారు సజ్జనులైన తమ పూర్వీకులపై శాపనార్థాలు పెట్టనంత వరకూ ఈ ఉమ్మత్ రూపుమాపబడదు"** (ఇబ్నె కసీర్) అని దైవ ప్రవక్త (స) సెలవిచ్చి ఉన్నారు. కాబట్టి మనం పర్సపరం కలహించుకోరాదు. ఎప్పుడన్నా ఏదన్నా అపోహ కారణంగా మన మధ్య వైమనస్యం ఏర్పడితే, సౌమనస్యంతో దాన్ని అధిగమించి మళ్ళీ దైవ దాసుల్లా, అన్నదమ్ముల్లా కలిసిపోవాలి. నేడు మనందరి అవసరం విబేధాల్లో పడి చీలిపోవడం కాదు. ఒకరి విభేదించే హక్కుని అంగీకరిస్తూనే, గౌరవిస్తూనే నిగ్రహంతో సమైక్యతకు పూనుకోవాలి మనం. విశ్వాసులందరిని ఏకతాటిపై తీసుకువచ్చేందుకు కంకణం కట్టాలి మనం. ఎక్కడ ఏ స్థాయిలో ధర్మ సేవ జరుగుతున్నా గుర్తించి, ప్రోత్సహించి, ప్రేమగా పలుకరించి, ఆదరువుగా నిలిచి, తోడ్పాటునందించాలి మనం. అందుగ్గాను – కల్లాకపటం లేని మనస్సు ప్రసాదించ మని ఆ విశ్వ ప్రభువును వేడుకుందాం రండి!

"మా ప్రభూ! మమ్మల్ని క్షమించు. మాకన్నా ముందు విశ్వసించిన మా సోదరులను కూడా క్షమించు. విశ్వాసుల యెడల మా హృదయాలలో ఎలాంటి కల్మషాన్ని, ద్వేషభావాన్నీ ఉంచకు. మా ప్రభూ! నిశ్చయంగా నీవు మృదువు స్వభావుడవు, కరుణ దాతవు". (అల్ హష్ర్: 10) ఆమీన్!

అబ్దుస్సలాం

telgo.indd 4 3/2/11 11:38 AM



మీరైతే ఏం చేస్తారు?

- శాంతి ప్రియ

'నాన్న గారూ! నేను ఖుర్‌ఆన్ చదువుకుంటున్నాను. **"ఖుర్‌ఆన్ చదివేటప్పుడు మౌనం వహించి, శ్రద్ధగా ఆలకించాలని"** అల్లాహ్ చెప్పి ఉన్నాడు. కాబట్టి మీ పాటికి మీరు మాట్లాడుతూ ఉండకండి, టీవీ సౌండ్ పెంచి చూడకండి. ఇలా గనక మీరు చేస్తే నన్ను డిష్టర్బ్ చేసినవారౌతారు, అల్లాహ్ ఆదేశాన్ని జవదాటినవారౌతారు' అని మీ అబ్బాయి మీతో అన్నాడే అనుకోండి –

'అమ్మా! మీరు ఇలా చీటికీమాటికి అబద్ధాలాడటం మానుకోండి. **"నిజం చెప్పడం ద్వారా పుణ్యం లభిస్తుంది. అది మనల్ని సత్కార్యం వైపు గొనిపోతుంది. సత్కార్యం స్వర్గానికి తీసుకెళుతుందని, అబద్ధాలడటం వల్ల పాపం చుట్టుకుని నరకంలో పోయి పడతాము"** అని ప్రవక్త (స) వారు చెప్పి ఉన్నారు. కనుక ఈ రోజు నుండి అసత్యాన్ని వీడి, సత్యం చెప్పడం అలవాటు చేసుకోండి' అని మీ అమ్మాయి మీతో అనిందే అనుకోండి –

గురువర్యా! 'మీ బట్టలు మురికిగా ఉండటం బాగా లేదు. మీరు సిగరెట్ త్రాగటం, పాన్‌పరాగ్ నమలడం మాకు నచ్చలేదు. మీలాంటి పెద్దలకు ఇది శోభనివ్వదు. **"మనిషిని, ఆర్థికంగా, ఆరోగ్య పరంగా హాని కలిగించే ప్రతి దాన్ని"** ఇస్లాం నిషేధించిన మాట తమరికి ఎరుకే కదా! కాబట్టి శుచీశుభ్రతలను పాటించడంతో పాటు సిగరెట్, పాన్‌పరాగ్ లాంటి వ్యర్థ వ్యసనాల్ని తక్షణమే విసర్జించండి' అని మీ శిష్యుడు మీతో అన్నాడే అనుకోండి –

'అన్నయ్యా! డుబ్బుంది కదా అని ఇష్టమొచ్చినట్టు ఖర్చు పెట్టడం సబబు కాదు. సారాయి, జూదం, సరదాలు, షికార్లు అంటూ డబ్బును తగలేయడం ఉచితం కాదు. **"దుబారా ఖర్చు చేసేవారు షైతాన్ సోదరులు"** అని స్వయంగా అల్లాహ్ సెలవిచ్చి ఉన్నాడు. కాబట్టి డబ్బును దుర్వినియోగించడం మాను కోండి' అని మీ తమ్ముడు మీతో అన్నాడే అనుకోండి–

మామయ్యా! ఎవరితో ఎలా వ్యవహరించాలో మీకు తెలియదు. **"ఉత్తమ నడవడిక గలవాడే మీలో ఉత్తముడు"** అని ప్రవక్త (స) వారు చెప్పారు. కాబట్టి ఎవరితో ఎలా వ్యవహరించాలో తెలుసుకోవడానికి మీరు ప్రవక్త (స) వారి ప్రవర్తనాశైలిని క్షుణ్ణంగా అధ్యాయనం చేయండి' అని మీ అల్లుడు మీతో అన్నాడే అనుకోండి –

'అత్తయ్యా! ఒకవేళ మీరు ఇరువురూ ఇలా పరస్పరం పోట్లాడుకుంటూ, బండ బూతులు తిట్టుకుంటూ ఉంటే పలువురు నవ్విపోతారు. పిల్లలు పాడయ్యే అవకాశం ఉంటుంది. **"నీతి నడవడికల గురించి గంటల తరబడి లెక్చర్స్ ఇచ్చే వ్యక్తికన్నా నడిచి చూడపించే వ్యక్తి మిన్న"** అని పెద్దలు అన్నారు. కాబట్టి మీ అలవాట్లను, చివాట్లు పెట్టే పద్ధతిని వదులు కోండి' అని మీ కోడలు పిల్ల మీతో చెప్పిందే అనుకోండి –

'అక్కయ్యా! నువ్వు ధనధనా చప్పుడు చేస్తూ నడుస్తావు. స్నేహితుల, బంధువల ముందర తమ్ముడ్ని పట్టుకుని చితకబాదుతావు. స్త్రీలలో కోమలత్వం, మృదుత్వం ఉండాలని నీకు తెలియదా? చప్పుడు చేస్తూ, వయ్యారమంతా ఒలకబోస్తూ నడవడం, ముక్కు పుటాలు అదిపడే సువాసన పూసుకుని నడి బజారులో పచార్లు చేయడం ఎంత ప్రమాదకరమో తెలీదా? ఇలా చేసే స్త్రీలపై ప్రవక్త (స) వారు గర్హించారు తెలుసా! కాబట్టి పిల్లలతో ప్రేమగా వ్యవహరించడం, సిగ్గూబిడయాలు కలిగి ఉండటం అలవర్చుకో' అని మీ చిట్టి చెల్లి మీతో అన్నదే అనుకోండి –

'బబ్లూ! ప్రేమ పేరుతో పరాయి స్త్రీల వెంట పడటం, వేధించడం, టార్చర్స్ పెట్టడం, హెరాస్మెంట్‌కి గురి చేయటం, గోడలు దూకి ఇళ్ళల్లోకి దూరటం మంచి అన్పించుకోదు. స్త్రీల చిత్రాలను కెమెరాలతో చిత్రీకరించి బ్లూ మెయిలింగ్ చేయటం, స్నానాల గదుల్లోకి మిద్దెల మీద నుండి తొంగి చూడటం ఎంత అసహ్య కార్యాలో, ఎంత భయంకర నేరాలో తెలుసా? ఇలా చేసేవారికి రేపు తీర్పు దినాన దేవుడిచ్చే శిక్ష ఎంత తీవ్రతరమయినదో ఒక్క సారి మననం చేసుకో! అందరి పట్టు నుంచి అవలీలగా తప్పించుకుంటున్న నీవు అల్లాహ్ పట్టు నుంచి తప్పించుకు పారిపోగలవా? కనుక మృత్యువు వచ్చి నిన్ను కబళించక ముందే, నీవు కాటి మట్టిలో కలిసి పోక ముందే, సమాధిలోని క్రీమి కీటకాలు నిన్ను కొరుక్కు తినక ముందే, సహాయం, పశ్చాత్తాప మార్గాలు మూసిపోక ముందే, దైవ దూతలొచ్చి నిన్ను నిలదీయక ముందే, దేవుడు నీతో లెక్క తీసుకోక ముందే, నీ జీవిత లెక్కలు సరిగున్నాయా లేదా? సరి చూసుకో! నిన్ను నీవు ప్రశ్నించుకో! పాప మన్నింపుకై పశ్చాత్తాపం నిండిన హృదయంతో దైవాన్ని వేడుకో!' అని మీ మిత్రుడు మీతో చెప్పాడే అనుకోండి –

'బావా! వడ్డీ చక్రవడ్డీలతో పేదల నడ్డీ విరగ్గొట్టడం, వారి రక్తాన్ని జలగలా పీల్చడం సబబు కాదు. **"తప్పు అని తెలిసి కూడా వడ్డీ గడ్డి తినడం దైవంతో, దైప ప్రవక్తతో కయ్యానికి కాలు దువ్వడం వంటిదే అవుతుంది".** ఇక అల్లాహ్‌తో విరోధం పెట్టకున్న దౌర్భాగ్యుడు బ్రతికి బట్టగడుతాడా? ఆలోచించు. గతం గతః. ఇక మీదట వడ్డీ తీసుకోనని, ప్రజల్ని వేధించనని ప్రమాణం చెయ్యి. **"ఒకరి సొమ్ము ను అన్యాయంగా కాజేసినవారు తమ కడుపుల్ని నరకాగ్నితో నింపుకుంటున్నారు"** అని ప్రవక్త (స) చెప్పి ఉన్నారు అని మీ బామర్ది మీతో అన్నాడే అనుకోండి – మీరేం చేస్తారు!!

'ఒక విశ్వాసి మరో విశ్వాసికి దర్పం లాంటి వాడు' అన్న మహా ప్రవక్త (స) వారి మాట ప్రకారం వయో పరిమితం పాటించక మీ తప్పుల్ని దిద్దుకుంటారా? లేదా వారు మీకన్నా వయస్సులో, విద్యలో చిన్నవాళ్ళన్న చిన్న చూపుతో, మీరు గొప్పవారు, పెద్దవారన్న అహంభావంతో వారి మాటల్ని ఇట్టే కొట్టి పారేస్తారా?

ఒకవేళ మీరే గనక ఈ వ్యతిరేక ధోరణిని అవలంబించినట్లయితే – ప్రవక్త (స) వారి హెచ్చరికను గుర్తుంచుకోండి. ఆయన (స) ఇలా అన్నారు:

"నరకవాసులు ఎవరో నేను మీకు తెలుపనా? పొగరుబోతు, పిసినిగొట్టు, గర్విష్టి అయిన ప్రతివాడూ (నరకవాసియే)".

(బుఖారీ, ముస్లిం)

telgo.indd 5 3/2/11 11:38 AM

సయ్యద్ అబ్దుస్సలాం ఖుద్రీ
abdussalamsyed@ymail.com

నేను ఇబ్రాహీమ్ ప్రార్థనా ఫలాన్ని

ఈసా సువార్త రూపాన్ని

"మీ పితామహుడైన ఇబ్రాహీమ్ ధర్మం (సముదాయం) ఇది. ఆయనే (అల్లాహ్‌యే) ఇంతకు మునుపు మీకు 'ముస్లిం' అని నామకరణం చేసాడు. ఇందు (ఖుర్‌ఆన్)లోనూ మీరు ముస్లింలుగానే వ్యవహరించబడ్డారు". (అల్ హజ్జ్: 78)

ప్రవేశిక

ఆది మానవుడు మరియు ప్రవక్త అయిన హజ్రత్ ఆదం (అ) మొదలు అంతిమ దైవ ప్రవక్త ముహమ్మద్ (స) వరకు వచ్చిన దైవ ప్రవక్తలు మానవాళికి అందజేసిన సందేశం 'దేవుడు ఒక్కడే' అన్నది. ఆదిమధ్యాంతరహితుడైన ఆ సర్వేశ్వరుడ్ని పూర్ణ హృదయంతోనూ, పూర్ణ వివేకంతోనూ, పూర్ణ బలంతోనూ పూజించాలన్నది. ఆ విధంగా ప్రవక్తలందరి జీవన ధర్మం ఒక్కటే. వారందరూ తీసుకొచ్చిన గ్రంథాలుగానీ, ప్రవేశపెట్టిన ధర్మశాస్త్రాలుగానీ ఒకే పరం జ్యోతి నుండి ఆవిర్భవించినవే. ఖుర్‌ఆన్‌లో ఇలా ఉంది:

(ఓ ప్రవక్తా! మేము నూహ్ వైపునకు, అతని తర్వాత వచ్చిన వైవ ప్రవక్తల వైపునకు వహీ పంపినట్లే (దివ్యావిష్కృతి అవతరింపజేసినట్లే) నీ వైపునకు కూడా 'వహీ'ని పంపాము. ఇంకా మేము ఇబ్రాహీమ్, ఇస్మాయీల్,ఇస్హాఖ్,యాఖూబ్ మరియు అతని సంతతి వారికి, ఈసా, అయ్యూబు, యూనుసు, హారూను, సులైమానుల వైపునకు కూడా వహీ పంపాము. ఇంకా మేము దావూదుకు జబూరు (గ్రంథం) కొసగాము". (4: 163)

అయితే ఐరోపాకు చెందిన చాలా మంది చరిత్రకారులు మత దురభిమానం వల్ల అంతిమ దైవ ప్రవక్త ముహమ్మద్ (స), ఇబ్రాహీమ్ (అ) గారి వంశానికి చెందిన వారన్న వాస్తవాన్ని ఆసాంతం కొట్టిపారేస్తారు. మరికొందరు– ఆయన్ను హజ్రత్ ఇస్మాయీల్ (అ) గారి సంతానంలోని వారుగా అంగీకరిస్తూనే ఇస్మాయీల్ (అ) దాసి కుమారుడు, అడవి గాడిద అని ఎద్దేవ చేస్తారు. ఈ తర్జన భర్జనల వెనక మత దురభిమానం పని చేస్తూ ఉందన్నది విస్పష్టం. ముందుగా ఒక నిర్ణయానికి వచ్చేసి తరువాత ఆధారాలు సేకరించడంలో సిద్ధహస్తులైన పాశ్చాత్య చరిత్రకారులు చెసే విమర్శలన్నింటిని మూడు శ్రేణులగా విభజించవచ్చు.

1) హజ్రత్ హాజిరా, హజ్రత్ ఇస్మాయీల్ (అ)లు అరేబియా వచ్చి స్థిర పడ్డారా? లేదా?

2) ఇంతకీ హజ్రత్ ఇబ్రాహీమ్ తన కుమారుల్లో బలి ఇవ్వబోయింది ఎవర్ని? ఇస్హాఖ్‌నా? ఇస్మాయీల్‌నా?

3) హజ్రత్ ఇస్మాయీల్ (అ) దాసి పుత్రుడా? జేష్ఠ పుత్రుడా?

హజ్రత్ హాజిరా, హజ్రత్ ఇస్మాయీల్ (అ)లు అరేబియా వచ్చి స్థిర పడ్డారా?

"తెల్లవారినప్పుడు అబ్రాహాము లేచి ఆహారము నీళ్ళ తిత్తిని తీసుకొని ఆ పిల్లవానితో కూడ హాగరునకు అప్పగించి ఆమె భుజము మీద వాటిని పెట్టి ఆమెను పంపివేసేను. ఆమె వెళ్ళి బెయెర్షెబా అరణ్యములో ఇటు అటు తిరుగుచుండెను. ఆ తిత్తిలోని నీళ్ళు అయిపోయిన తరువాత ఆమె ఒక పొద క్రింద ఆ చిన్నవాని పడవేసి ఈ పిల్లవాని చావు నేను చూడలేనని అనుకొని, వింటి వేతదూరము వెళ్ళి అతని ఎదురుగా కూర్చుండెను. ఆమె యెదురుగా కూర్చుండి యెలుగెత్తి ఏడ్చెను. దేవుడు ఆ చిన్నవాని మొరను వినెను. అప్పుడు దేవుని దూత ఆకాశము నుండి హాగరును పిలిచి – హాగరూ నీకేమి వచ్చినది? భయపడుకుము; ఆ చిన్నవాడున్న చోట దేవుడు వాని స్వరము వినియున్నాడు; నీవు లేచి ఆ చిన్నవానిని లేవనెత్తి నీ చేత పట్టుకొనుము; వానిని గొప్ప జనముగా చేసెదని ఆమెతో అనెను. మరియు దేవుడు ఆమె కన్నులు తెరచి నందున ఆమె నీళ్ళ ఊట చూచి వెళ్ళి ఆ తిత్తిని నీళ్ళతో నింపి చిన్నవానికి త్రాగనిచ్చెను. దేవుడు ఆ చిన్నవానికి తోడైయుండెను. అతడు పెరిగి పెద్దవాడై ఆ అరణ్యములో కాపురముండి విలుకాడాయెను. అతడు పారాను అరణ్యములో నున్నప్పుడు అతని తల్లి ఐగుప్తు దేశమునుండి ఒక స్త్రీని తెచ్చి అతనికి పెండ్లి చేసెను.
(ఆదికాండము – 21: 15-21)

ముఖ్యాంశాలు

అ) ఈ వచనాల ద్వారా అవగతమయ్యే దేమిటంటే హజ్రత్ ఇస్మాయీల్ ఇంటి

telgo.indd 6 3/2/11 11:38 AM

నుండి బయలుదేరినప్పుడు శిశువు మాత్రమే. అందుకే హాజ్రత్ హాజిరా (అ) నీళ్ల తిత్తితోపాటు ఆ పసివాణ్ణి కూడా తన భుజాలపై ఎత్తుకున్నది. కాని తౌరాతులో ఏమనబడిందో చూడండి:

"అప్పుడు అబ్రాహాము తన కుమారుడైన ఇస్మాయేలును, తన ఇంట పుట్టిన వారందరిని, తన వెండితో కొనబడిన వారందరిని, అబ్రాహాము, ఇంటి మనుషులలో ప్రతివానిని పట్టుకుని దేవుడు తనతో చెప్పిన ప్రకారము ఆ దినమందే వారి గోప్యాంగ చర్మము సున్నతి (వడుగు) చేసెను. అబ్రాహాము గోప్యాంగ చర్మము సున్నతి చేయబడినప్పుడు అతడు తొంబది తొమ్మిది యేండ్లవాడు. అతని కుమారుడైన ఇష్మాయేలు గోప్యాంగ చర్మము సున్నతి చేయబడినప్పుడు అతడు పదమూడేండ్లవాడు. ఒక్క దినమందే అబ్రాహామును అతని కుమారుడైన ఇష్మాయేలును సున్నతి పొందిరి".
(ఆదికాండము – 17: 24-27)

దీన్ని బట్టి విదితమయ్యేదేమిటంటే 'ఖత్నా' (వడుగు) చేసిన పిమ్మటే ఇస్మాయీల్‌ను ఇంటి నుండి వెళ్ళగొట్టిన సంఘటన జరిగింది. కాబట్టి అప్పటికి ఆ అబ్బాయికి 13 సంవత్సరాలకంటే ఎక్కువే ఉండాలి. అంటే అప్పటికి అతను పసివాడు కాదన్న మాట. తల్లి తన భుజస్కంధాలపై ఎత్తుకుని తిరగవలసిన వయస్సు కాదది. ఈ వృత్తాంతం ద్వారా అర్థమయ్యే మరో విషయం – ఆ వయస్సులో ఇబ్రాహీమ్ తన ఆలుబిడ్డలను ఆ తరహాలో సాగనంపాల్సిన అవసరం లేదు అన్నది. అలాగే హాజ్రత్ ఇస్మాయీల్ (అ) పుట్టినప్పుడు ఇబ్రాహీమ్ (అ)కు 86 ఏండ్లు (ఆది16: 16). ఇస్సాకు పుట్టినప్పుడు 100 ఏండ్లు (ఆది: 21:6) అంటే ఇస్మాయీలు ఇస్సాకుకన్నా కనీసం లేదంటే 14 సం.లు పెద్ద. సాధారణంగా పిల్లలు 2 లేక 3 ఏండ్లకు పాలు విడవటం జరుగుతుంది. ఇస్సాకు కనీసం 2 ఏండ్ల వయస్సులో పాలు విడిచి ఉన్నా ఇస్మాయీల్ 16 ఏండ్ల యువకుడు. శారాయి, ఇస్మాయీల్ మరియు హాజిరాను ఇస్సాకు పాలు విడిచినప్పుడు వెళ్లగొట్టింది అనుకుంటే అప్పుడు ఇస్మాయీల్ కనీసం 16 ఏండ్ల యువకుడు. అనగా 16 ఏండ్ల యువకుడ్ని పిల్లవానిగా మార్చివేశారు. దీన్నిబట్టి అర్థమయ్యేదేమిటంటే ఇస్మాయీల్ గారి విశిష్ఠతను బైబిల్ గ్రంథంలో కావాలనే కప్పి పుచ్చడం జరిగిందన్నది. ఖుర్‌ఆన్‌లో ఇలా ఉంది: "ఓ గ్రంథ ప్రజలారా! సత్యాన్ని అసత్యంతో కప్పిపుచ్చకండి". (3: 71)

ఆ) హాజ్రత్ ఇస్మాయీల్ (అ) ఫారాను పర్వతం వద్ద నివసిస్తూ విలుకాడయ్యారు అని పై వచనంలో ఉంది. ఇంతకీ ఫారాను అరణ్యం ఎక్కడుంది? అది ఫాలస్తీనాకు దక్షిణాన ఉన్న ఎడారి అని క్రైస్తవులంటారు. కాబట్టి హాజ్రత్ ఇస్మాయీల్ అరేబియాలోకి వచ్చి ఉండటం జరగలేదని వాదిస్తారు.'ఫారాన్' హిజాజ్ పర్వతాల్లోని ఒక పర్వతం పేరన్న విషయంలో భౌగోళిక శాస్త్రవేత్తల మధ్య ఏకాభిప్రాయం ఉంది. "ముఅజముల్ బుల్దాన్"లో ఈ విషయం స్పష్టంగా ఉంది. కానీ క్రైస్తవ సోదరులు దీంతో ఏకీభవించరు. అయితే అరేబియా భూభాగం ఉత్తర సరిహద్దు ఒకప్పుడు ఎంత వరకు విస్తరించి ఉండేదో తెలుపటం అవసరం.

మూస్యోలోబాన్ 'అరబ్బు సంస్కృతి' అనే గ్రంథంలో ఇలా వ్రాస్తున్నాడు: "ఈ ద్వీపం (అరేబియా) ఉత్తర సరిహద్దు గురించి చెప్పటం అంత తేలికైన విషయం కాదు. అది చాలా క్లిష్టమయినది. అది గాజా పట్టి నుండి మొదలై ఫాలస్తీనలోని మరొక పట్టణం, మధ్యదరా సముద్రం వరకు విస్తరించి ఉంది. మరొక గీతను మృత సముద్రం దాకా గీసి, అక్కడి నుండి డెమాస్కస్ వైపు పోవచ్చు. డెమాస్కస్ నుంచి మళ్ళీ నైలు నది వరకు, నైలు నది తీరం నుంచి అలా అలా వెళ్ళి పర్షియన్ జలసంధి వరకు వచ్చి గీతను కలిపితే అప్పుడు అరేబియా ఉత్తర సరిహద్దు పూర్తవుతుంది".

ఇక తౌరాతులో ఇస్మాయీల్ స్థిరపడిన స్థలం గురించి వర్ణిస్తూ వాడిన పదజాలం ఒక సారి పరిశీలిద్దాం!

"ఆయన హోయల నుండి షోర్ వరకు ఐగుప్తు రాజ్యానికి ఎదర ఉన్న దారిలో ఉండేవారు. అక్కడి నుంచి సూర్‌కు వెళ్ళే మార్గం ఉంది".

ఈ లెక్కన చూస్తే ఈజిప్టు రాజ్యానికి ఎదర ఉన్న భూభాగం ఏదంటే అది అరేబియా భూభాగమే. ఆ విధంగా హాజ్రత్ హాజిరా అరేబియా భూభాగంలో స్థిరపడ్డారన్నది తిరులేనిదని తెలుస్తుంది. 'కొత్త నిబంధనలు'లో పౌలు గలతీయులకు వ్రాసిన ఒక లేఖలో ఇలా ఉంది: "వాటిలో ఒకటి సినాయి కొండ సంబంధమైనదై....ఇది హాగరు. ఈ హాగరు అనునది అరేబియా దేశములో ఉన్న సీనాయి కొండయే". (గలతీయులకు-4: 25,26)

ఇ) **'దేవుడు ఆమె కన్నులు తెరచి నందున ఆమె నీళ్ళ ఊట చూచి వెళ్ళి ఆ తిత్తిని నీళ్ళతో నింపి చిన్నవానికి త్రాగనిచ్చెను'** అన్న వచనం రీత్యా అటువంటి చారిత్రాత్మకమైన, సాక్ష్యార్థమైన బావి విశ్వ మొత్తంలో ఒక మక్కాలోనే ఉంది. అదే 'బిఅర్ జమ్‌జమ్' జమ్‌జమ్ బావి. అంటే హాజ్రత్ ఇస్మాయీల్ (అ) స్థిరపడిన ప్రదేశం అరేబియా భూభాగమేనన్నది నిర్వివాదాంశం. అక్కడ ఆయన తన తండ్రి ప్రవక్త ఇబ్రాహీమ్ (అ)తో కలిసి కాబా గృహాన్ని నిర్మించారన్నది కూడా జగమెరిగిన సత్యం. ఆ గృహం వైపే విశ్వాస లోకమంతా ముఖం త్రిప్పి నమాజు చేస్తారన్నది కూడా అందరికీ విదితమే. అదే గృహాన్ని ఉద్దేశించిన హజ్జ్ ఉమ్రాలు కూడా చేయబడతాయన్నదీ విస్పష్టమే. ఖుర్‌ఆలో ఇలా ఉంది: "మేము కాబా గృహాన్ని ప్రజల కోసం (ఆరాధనా) కేంద్రంగాను, శాంతి నిలయంగాను చేసి, ఇబ్రాహీమ్ నిలబడిన చోటును ప్రార్థనా స్థలంగా చేసుకోవలసిందిగా ప్రజలను ఆదేశించాము. మరోవైపు **"నా ఈ అలయాన్ని ప్రజలు ప్రదక్షిణ చేయడానికి, అందులో ధ్యానించడానికి, మోకరిల్లటానికి, సాష్టాంగపడటానికి పవిత్రంగా, పరిశుద్ధంగా ఉంచాల"**ని మేము ఇబ్రాహీమ్‌ని, ఇస్మాయీల్‌ని కూడా ఆజ్ఞాపించాము". (బఖరా: 125)

(ఇంకా ఉంది)

telgo.indd 7 3/2/11 11:40 AM

మనసా! అతిగా ఆశ పడకే!!

– ముహమ్మద్ హుసైన్ బొర్రా

ఈ రోజు సమాజంలో పరిస్థితి ఎలా ఉందంటే ఆ పక్కవారు పచ్చగా వున్నా ఈ పక్కవారికి కళ్ళు మంట, కడుపు మంట. అరబీ భాషలో ఈర్ష్యను, అసూయ చెందటాన్ని హసద్ అంటారు.

పక్క వాడికి ప్రమోషనొచ్చినా, 10 దినార్లు జీతమెక్కువొచ్చే ఉద్యోగమొచ్చినా, తనకంటే మంచి హోదా ఉన్నా అసూయే. ఎప్పుడైతే మనిషి తనకున్న దాంతో తృప్తి చెందడో అప్పుడే మనసులో ఒక దురాలోచన పుడుతుంది. అల్లాహ్ ఇతరులకిచ్చే భాగ్యాలను చూసి, అరే అతను నాకంటే ఎందులో ఎక్కువ? అల్లాహ్ అతనికే ఎందుకెక్కువిచ్చాడు? అయినా అతనికంటే ఆ అవసరం నాకే ఎక్కువని అల్లాహ్‌కు తెలుసు కదా! అయినా ప్రొమోషనేమో ఇతనికీ, జీతం ఎక్కువచ్చే ఉద్యోగమూ ఇతనికే, కష్టాలు మాత్రం నాకు, అనే ఒక అసంతృప్తి మనసులో బీజం వేసుకుని అది నిదానంగా అసూయ అనే అలజడికి ఆజ్యం పోస్తుంది.

అబూహురైరా ననుసరించి ప్రవక్త(స) ప్రవచనం: **"మిమ్మల్ని మీరు ఈర్ష్య నుండి రక్షించుకోండి. ఎందుచేతనంటే, నిప్పు కట్టెల్ని లేదా ఎండుగడ్డిని ఎలా భస్మీపటం చేస్తుందో, అలా ఈర్ష్య సత్కార్యాల్ని స్వాహా చేస్తుంది".**

ఈర్ష్య వల్ల మనిషి దహించుకోవడమే కాక అతని శక్తులన్ని ఆ అగ్నికి ఆహుతి అవుతాయి. ఆ పరిస్థితిలో మనిషి సత్కార్యాలే కాదు మరే కార్యాలు కూడా చేయలేడు. అందువల్లనే ఈర్ష్య నుండి దూరంగా మసలుకోవాలని ప్రవక్త(స) బోధించారు. ఈర్ష్యను దూరం చేసుకునేందుకు మనిషి తనకు ఉన్న దాంతో తృప్తి చెందటం అలవరచుకోవాలి.


ఈర్ష్య చెందటానికి స్నేహం, బంధుత్వం అస్సలడ్డురావు. దివ్య ఖుర్‌ఆన్‌లోని సూర యూసుఫ్ వచనాలు 4 మరియు 5 లను చదివితే ఈ విషయం మనకు స్పష్టంగా తెలుస్తుంది. యూసుఫ్(అ) గారు తన తండ్రితో, నాన్నా! నేను ఒక కలగన్నాను, ఆ కలలో పదకొండు నక్షత్రాలు, సూర్య చంద్రులు నాకు సాష్టాంగ ప్రణామం చేస్తున్నట్లు కనిపించాయి' అని చెప్పినప్పుడు యాకూబ్(అ) **"బాబూ! నువ్వు ఈ కలను గురించి నీ సోదరులకు మాత్రం చెప్పవద్దు. బహుశా వారు (అసూయతో) నీకు వ్యతిరేకంగా కుట్ర పన్ని వచ్చు, నిశ్చయంగా షైతాన్ మనిషికి బద్ధ విరోధి."** అన్నారు.

మనసు లేదా హృదయం మూడు విధాలు. మొదటిది: చెడు ఆలోచనలు కలది(నఫ్సుల్ అమ్మారా) రెండవది: మంచి ఆలోచనలు కలది (నఫ్సుల్ లవ్వామా).మూడవది: సంతృప్తి చెందిన‌ది (నఫ్సుల్ ముత్మఇన్న). ఎప్పుడైతే మనసులో అసంతృప్తి అనే అలజడి మొదలౌతుందో అప్పుడు చెడు ఆలోచనల (నఫ్సుల్ అమ్మారా)ను తృప్తి పరచడానికి మనిషి ఎంతటికైనా దిగజారుతాడు. ఈ నఫ్సుల్ అమ్మారా రెండు పనులు చేస్తుంది. మొదటిది: మనసులో భయాందోళనలను కలిగించి మనిషిని సత్కార్యాల నుండి బయటకు లాగుతుంది. రెండవది: వివిధ భ్రమలు కల్పించి దుష్కర్మలనే ఊబిలోనికి నెట్టేస్తుంది. రకరకాల పగటి కలల్ని చూపించి అవే పనిడి కలలంటూ మనిషిని నట్టేట ముంచుతుంది. షైతానుకు కావలసిందిదే .

షైతాన్ మనిషికి బద్ధవిరోధి. ఎప్పుడూ మనిషిని కవ్వించి, పెడత్రోవ పట్టించి, అసూయ ద్వేషాలను రగుల్కొలపాలని చూస్తుంటాడు. ఎప్పుడైతే మనిషి ఈ అసూయాద్వేషాలకు లోనవుతాడో అప్పుడు అల్లాహ్, ఎదుటివాడికి నా కంటే ఎక్కువ ఎందుకిచ్చాడు అని ఆలోచిస్తాడు. ఆ విధంగా ఎప్పుడైతే ఆలోచిస్తాడో అప్పుడు మహాపాపం చేసిన వాడౌతాడు. ఎందుకంటే ఈ విధంగా ఆలోచించడం ద్వారా మనిషి అల్లాహ్ సృష్టిని, ఆయన విచక్షణాధికారాన్ని ప్రశ్నించినవాడౌతాడు. గనక సూర అల్ ముల్క్‌లో ఇలా ఉంది: '

"యావత్తు విశ్వసార్వభౌమత్వం కలిగి ఉన్న అల్లాహ్ ఎంతో శుభదాయకుడు. ఆయన ప్రతి వస్తువుపై ప్రతి విషయంపై సర్వాధికారం కలిగి ఉన్నాడు."

అల్లాహ్ తాను తలచిన వారిలో కొందరికి పుష్కలంగా, మరి కొందరికి స్వల్పంగా ఉపాధినిస్తాడు. విశ్వసించిన వారికి ఇందులో అనేక సూచనలున్నాయి. సూర అంబియా వచనం 35; **"మేము మిమ్మల్ని మంచీ చెడు స్థితులు కలిగించి పరీక్షిస్తున్నాం. మిరంతా మా దగ్గరికే తిరిగి రావలసి ఉంది."**



telgo.indd 8 3/2/11 11:42 AM

ఒక మనిషి తనకు తెలిసినవారికెవరికైనా ఉద్యోగం లభిస్తే చూసి అసూయ పడతాడు. కానీ ఇతనికేమీ తెలుసు? ఆ ఉద్యోగం లభించిన వ్యక్తికి అది న్యాయతా (శుభమా) లేదా, నిక్మతా(అశుభమా)? అది అల్లాహ్‌కు మాత్రమే తెలుసు. బహుశా అల్లాహ్ యొక్క పరీక్షలో ఇదీ ఓ భాగమేమో! అందుకే సూర బనీ ఇస్రాయీల్, వచనం 85లో ఇలా అనబడింది: **'మీకు పరిమిత జ్ఞానం ప్రసాదించ బడింది.'**

దురదృష్టవశాత్తూ ఆ కారు యజమానికి మార్గం మధ్యలో దుర్ఘటన జరిగి కారు మొత్తం తుక్కుతుక్కైపోవచ్చు, కాలో చేయో విరగొచ్చు. మరదే కారు ఇతనికి లభించి ఉంటే ఎవరి కాళ్ళూ చేతులు విరిగి ఉండేవి!?

ఎవరైతే నఫ్సుల్ అమ్మారా అంటే చెడు ఆలోచనలకు లోనౌతారో వారు తమ ఆత్మలకు అన్యాయం చేసుకున్నవారౌతారు. ఎందుకంటే ఈ అసూయ అనేది ఒక మానసిక వ్యాధి. శారీరక వ్యాధి అయితే ఏ మందో మాకో ఇచ్చి నయం చేయ వచ్చేమోగానీ, ఈర్ష్యాద్వేషాలనే మానసిక రోగానికి అల్లాహ్ ఇచ్చే సద్బుద్ధి లేదా సన్మార్గం తప్ప మరేదీ స్వస్థత చేకూర్చ లేదు.

ఒకవేళ ఎవరైనా, దేవుడు మాకు అన్యాయం చేశాడు అని మూర్ఖంగా వాగితే వారికి ఖుర్‌ఆన్ ఇచ్చే సమాధానం, సూర యూనుస్, వచనం: 44: **"అల్లాహ్ మానవులకెన్నటికీ అన్యాయం చేయడు. వారే ఆత్మ వంచనకు పాల్పడుతున్నారు".**

ఇంకా సూర జుమర్ వచనం- 53లో ఇలా అనబడింది: **"ఆత్మ వంచనకు పాల్పడిన నా దాసులారా ! దేవుని కారుణ్యం పట్ల నిరాశ చెందకండి."**

ఇంకో రకం వ్యక్తులుంటారు. ఇరుగు పొరుగెవరికైనా అదృష్టం తలుపుతడితే వీళ్ళ హృదయాలు కుంచించుకుపోతాయి. వారికి శుభాకాంక్షలు తెలియజేయాల్సింది పోయి, ఆ అదష్టం అలాగే వెనక్కి పోవాలి; పోతూ పోతూ ఉన్నది కూడా ఊడ్చి పెట్టుకు పోవాలని కోరుకుంటారు. దాని కోసం వారు చేయని ప్రార్థనా ఉండదు. చెల్లించని మొక్కబడి ఉండదు.

"మిమ్మల్ని మీరు ఈర్ష్య నుండి రక్షించుకోండి. ఎందుచేత నంటే, నిప్పు కట్టెల్ని లేదా ఎండుగడ్డిని ఎలా భస్మీపటం చేస్తుందో, అలా ఈర్ష్య సత్కార్యాల్ని స్వాహా చేస్తుంది".

'తన కోసం ఇష్టపడే దాన్నే తన ముస్లిం సోదరుని కోసం కూడా ఇష్టపడనంత వరకూ ఏ వ్యక్తీ నిజమైన విశ్వాసి కాలేడు' అని మహా ప్రవక్త(స) ప్రవచించారు.

(బుఖారీ, ముస్లిం)

ఈ హదీసు వెలుగులో మనిషి, తన ఆచరణను బేరీజు వేసుకుంటే విశ్వాసంలో తను ఎంత లోతులో ఉన్నాడో తెలుస్తుంది. అలాగే ఇతరులపట్ల అనారోగ్య భావాలు, ఊహలు కలిగిన వ్యక్తులు పైకి నవ్వుతూ మాట్లాడినా వారి ప్రవర్తన మాత్రం 'నోటితో నవ్వి నొసటితో వెక్కిరించినట్లు' ఉంటుంది. అటువంటి వ్యక్తులు ఈ హదీసును తెలుసుకుంటే ఎంత బాగుండు!

హజ్రత్ అనస్ (ర) గారి ఉల్లేఖనం:
"మీరు ఒకరిపైనొకరు అసూయాద్వేషాలు పెంచుకోకండి, పరోక్షనిందకు పాల్పడకండి. దైవదాసులారా! మీరంతా పరస్పరం అన్నదమ్ములుగా సోదరభావంతో జీవించండి. తోటి ముస్లిం సోదరునితో మూడు రోజులకన్నా మించి మాట్లాడకుండా ఉండటం ధర్మసమ్మతం కాదు".

ఖుర్‌ఆన్ బోధనలకనుగుణంగా మనిషి జీవితాన్ని తీర్చిదిద్దుకుంటే ఇటువంటి తప్పులు జరగవు. సూర బనీ ఇస్రాయీల్, వచనం 82లో ఇలా ఉంది: **"మేము ఖుర్‌ఆన్‌లో విశ్వాసులకు స్వస్థత దైవ కారుణ్యాలు చేకూర్చే విషయాలు అంద జేస్తున్నాం."**

హృదయాన్నీ, మనస్సునూ మంచి దారిలో పెట్టుకోవాలని ఎవరైతే అభిలషిస్తారో దైవానుగ్రహం వల్ల వారి మనస్సులు నఫ్సుల్ అమ్మారా నుండి నఫ్సుల్ లవ్వామా వైపు మరలుతాయి. చెడు పనుల తలంపులు వచ్చినప్పుడల్లా ఈ నఫ్సుల్ లవ్వామా మనిషిని వారిస్తుంది.

మనిషి ఎప్పుడైతే నఫ్సుల్ అమ్మారా నుండి నఫ్సుల్ లవ్వామాకు చేరుకుంటాడో క్రమేణా అతడు నఫ్సుల్ ముత్మ ఇన్న (సంతృప్త హృదయం)కి దగ్గరౌతాడు. అటువంటి వ్యక్తినుద్దేశించి అల్లాహ్ ఖుర్‌ఆన్ సూర అల్-ఫజ్ర్ వచనాలు 27- 30లో ఇలా అన్నాడు:
"సంతృప్తి చెందిన ఓ మనసా! పద నీ ప్రభువు సన్నిధికి, నీవు ఆయన పట్ల సంతసించావు, ఆయన నీ పట్ల సంతసించాడు. నీవు నా పుణ్య దాసుల్లో చేరి నా స్వర్గంలో ప్రవే శించు."

సూర ఆలి ఇమ్రాన్, వచనం 185లో ఇలా ఉంది: **"ప్రతి ప్రాణి మరణం మజా చవి చూడక తప్పదు"** గిట్టిన ప్రతి జీవీ విశ్వప్రభువు సమక్షాన తమ కర్మల చిట్టాలను చూసుకోవలసి ఉంది. సూర అల్ మోమినూన్ 102-103లో ఇలా పేర్కొన బడింది: **"ఎవరి కర్మల త్రాసు పళ్ళాలు బరువుగా ఉంటాయో వారు కృతార్థులౌతారు. మరెవరి కర్మల త్రాసు పళ్ళాలు తేలికగా ఉంటాయో వారు ఆత్మ వినాశకులౌతారు. వారు సదా నరకంలో ఉంటారు."**

ఇంకా సూర అష్షమ్స్, వచనాలు 9-10లో ఇలా చెప్పబడింది: **"ఆత్మ ప్రక్షాళన చేసుకున్నవాడు ధన్యుడు. అంత రాత్మను అణచి పెట్టినవాడు నాశనమౌతాడు."**

ప్రశ్నా పత్రం మరియు వాటి జవాబులూ ముందే తెలిసినా తీరా పరీక్షలందు ఏమీ రాయలేని వాని పరిస్థితి ఎలా ఉంటుందో అదే పరిస్థితి ఆల్లాహ్ ముందు ఎదురైతే.... సూర అల్ ఫలక్, వచనం 5: ప్రకారం " అసూయ పరుడు అసూయ చెందినప్పటి కీడు నుండి నేను నా ప్రభువు రక్షణ కోరుతు న్నాను." అని సర్వకాల సర్వావస్థల యందు అల్లాహ్‌ను ప్రార్థించవలసి ఉంది. ప్రియప్రవక్త (స) గారు ఇలా సెలవిచ్చారు:
"అల్లాహ్ మీ రంగు, రూపురేఖలను చూడడు. మీ ఆచరణలను, మీ హృదయాలను మాత్రమే చూస్తాడు".

ఏ వ్యక్తి హృదయంలో ఏముందో, అది ఆ వ్యక్తికి మరియు అతని సృష్టికర్తకు మాత్రమే తెలుస్తుంది. మనందరినీ అల్లాహ్ ఈ మానసిక వ్యాధి నుండి కాపాడు గాక! (ఆమీన్)

telgo.indd 9 3/2/11 11:42 AM

పడతి ప్రగతి పథంలో పరదా ప్రతిబంధకం కాదు!



సయ్యిద్ షమీమ్ సుల్తానా

నా ప్రియమైన చిట్టి చెల్లీ!

దైవానికి భయపడు. స్త్రీలు పురుషుల్లా వ్యవహరించటాన్ని, పురుషులు స్త్రీలాగా వ్యవహరించడాన్ని దైవ ప్రవక్త (స) తీవ్రంగా ఖండించారు. స్త్రీల దుస్తుల్లాంటి బట్టలు ధరించే పురుషులను, పురుషుల బట్టల్లాంటి దుస్తులు ధరించే స్త్రీలను దైవ ప్రవక్త (స) శపించారు. (అబూ దావూద్) వేరొక ఉల్లేఖనంలో: "స్త్రీలను అనుకరించే పురుషుల్ని, పురుషుల్ని అనుకరించే స్త్రీలను దైవ ప్రవక్త (స) శపించారు" అని ఉంది. (బుఖారీ)

అల్లాహ్ ప్రకృతి పరంగా స్త్రీపురుషులిరువురిలోనూ వేర్వేరు స్వభావాలను పొందుపర్చాడు. అలాంటప్పుడు స్త్రీపురుషులు ఒండొకరి స్వభావాల్ని అనుకరించే ప్రయత్నం చేయరాదు. అలా చేయడం దైవాగ్రహానికి కారణమవుతుంది. అయితే నేడు మనం చూస్తున్నదేమిటి? పాశ్చాత్య హేయ సంస్కృతి దుష్ప్రభావానికి బానిసలైన కొందరు దేవుడు తమలో పొందుపరచిన స్వభావానికి విరుద్ధంగా ప్రవర్తిస్తున్నారు. పరాయి పురుషులతో చెట్టా పట్టాలేసుకుని క్లబ్బుల్లో, ప్లబ్బుల్లో, పార్కుల్లో జల్సాగా తిరుగుతున్నారు. వారికి ఇటు పేరెంట్స్ అంటే గౌరవం లేదు. అటు ప్రభువు అంటే భయం లేదు. ఈ విధంగా ఆధునికత మోజులో పడి స్త్రీలు చివరిని తమ స్త్రీత్వాన్నే కోల్పోతున్నారు. తమ ఆత్మలకు తామే అన్యాయం చేసుకుంటున్నారు. ఓ కవి ఇలా అన్నాడు:

పాశ్చాత్య నాగరికతతో ప్రాబ్లమ్ ఏమీ లేదు
మత ధర్మాలుంటాయి కానీ విశ్వాసం నశిస్తుంది అంతే.
ఇక విశ్వాసమే లేనప్పుడు సిగ్గు సిరి ఎక్కడుంటుంది? అదీ కాస్త పోతుంది.

ఒక్క ప్రవక్త ముహమ్మద్ (స) మాత్రమే కాక గత ప్రవక్తలందరూ ఇలాంటి నిర్లజ్జ తను, వికృత చేష్టల్ని, విష సంస్కృతిని తీవ్రంగా గర్హించారు. "స్త్రీ, పురుష వేషము వేసికొన కూడదు. పురుషుడు, స్త్రీ వేషము ధరింపకూడదు. అలాగు చేయు వారందరును నీ దేవుడైన యెహోవాకు హేయులు". (ద్వితీయోపదేశ కాండము – 22:5)

ఏమిటి? స్త్రీ తనకిష్టమైన దుస్తులు ధరించకూడదా? అంటావా! ధరించ వచ్చు. ఆ విషయానికొస్తే అందమైన దుస్తులే ధరించవచ్చు. కాని సభ్యతా సంస్కారాల్ని మరిచిపోకూడదు అన్నది అల్లాహ్ మరియు ఆయన ప్రవక్తలందరి అభిమతం. ఖుర్ఆన్‌లో ఇలా ఉంది:

"ఓ ఆదం సంతానమా! మీరు మీ మర్మాయవాలను కప్పుకోవడానికి, మీ దేహానికి రక్షణగా, అలంకరణగా ఉపయోగ పడటానికి మేము మీకు దుస్తులు ప్రసాదించాము. అయితే అన్నింటికంటే భయభక్తుల దుస్తులే ఎంతో శ్రేష్ఠమైనవి. ఇది (వస్త్రధారణ ధర్మం) అల్లాహ్ సూచనల్లోని ఒక సూచన. మీరీ విషయం గ్రహిస్తారని (ఆశించబడుతోంది)".

(దివ్య ఖుర్ఆన్ – 7: 26)

ముఖ్యాంశాలు:

1) దుస్తులు మర్మాయవాలను కప్పుకోవడానికే గాని అంగాంగ ప్రదర్శనల కోసం కాదు.

2) దుస్తులు దేహ రక్షణ కోసమే. అంటే – ఎండ నుండి, చలి నుండి, చెడు మనస్కుల దృష్టి నుండి రక్షణ కల్పించేందుకు మాత్రమే. సింగారాన్ని ఒలకబోస్తూ దారిన పోయేవారిని కవ్వించేందుకు కాదు.

3) మనం వేసుకునే దుస్తుల్లో సభ్యత, సంస్కారాలు ఉట్టిపడాలి. అంతే గాని 'సిగ్గు విడిచిన ముండ' అనే విధంగా ఉండకూడదు.

4) దేహానికి ఇంపైన, పొందికైన, నిండైన దుస్తులు ధరించడంతోపాటు ఆత్మకు సయితం తఖ్వా (దైవభీతి) దుస్తులు ధరింపజేయాలి. ఇలా ఎవరయితే చేస్తారో వారు ఇటు ప్రజల దృష్టిలోనూ, అటు ప్రభువు దృష్టిలోనూ ప్రశంసనీయులవుతారు. ఇక వ్యతిరేక ధోరణిని అవలంబించే వారినుద్దేశించి దైవప్రవక్త (స) ఇలా హెచ్చరించారు:

(కాబట్టి) "మీరు మక్కం బొరింగ పాపాకు కూడా దూరంగా ఉండండి. రొస్స పాపాకు కూడా దూరంగా మసులుకోండి". (ఈ హెచ్చరికను పెడచెవిన పెట్టి పాప కృత్యాలకు పాల్పడుతున్నారు నిశ్చయంగా త్వరలోనే తమ పాపాలకు తగిన శిక్ష అనుభవిస్తారు".
(అన్‌ఆమ్: 120)

telgo.indd 10 3/2/11 11:42 AM

"దుస్తులు ధరించి కూడా దిగంబరంగా ఉండి ఇతరుల్ని ఆకట్టుకోవడం, ఇతరుల చే ఆకర్షించబడటం చేస్తూ పొగరుబోతు ఒంటెలా మెడ వంకర పెట్టి మిడిసి పడుతూ, వయ్యారంగా నడిచే స్త్రీలు ఎన్న టికీ స్వర్గంలో ప్రవేశించలేరు. అసలు దాని సుగంధ పరిమళాన్ని కూడా వారు ఆఘ్రాణించలేరు". (ముస్లిం)

మరో హదీసులో ఇలా ఉంది:
"ఏ స్త్రీ అయితే ముక్కుపుటాలదిరే ఘాటైన అత్తరు పూసుకుని పురుషుల మధ్య గుండా నడిచిపోతుందో ఆమె తిరుగు బోతు స్త్రీ వంటిది". (తిర్మిజీ)

హజ్రత్ అలీ (ర) ఇలా అన్నారు: **"ఓ పురుష జాతి జనుల్లారా! మీకేమయ్యింది? మీలోని పౌరుషం చచ్చిందా? లేదా మీ బుద్ధి మందగించిందా? మీరిలా మీ స్త్రీలను బజార్లలో విచ్చలవిడిగా తిరిగేం దుకు వదిలేశారే! వారు పరాయి పురుషు లతోనూ, పరాయి పురుషులు వారితోనూ వాడి, వేడి చూపులు పంచుకునేందుకా మీరు వారిని మనువాడింది? (మనిషి చూపులతో సయితం వ్యభిచరిస్తాడన్న సంగతి మీకు తెలియదా?).**

ఓ నా చిట్టి చెల్లీ! ఎంతో నాగరికులం, అభ్యుదయవాదులం అని చెప్పుకునే నేటి పాశ్చాత్య నాగరికత వెర్రిని తలకెక్కించు కున్న పిచ్చోళ్ళు – పురుషులకయితే ఫుల్ సూటు, నెత్తిన హ్యాటును ప్రసాదించి, స్త్రీలను మాత్రం నగ్నంగా, అర్ధనగ్న వస్త్ర ధారణలో చూడగోరుతున్నారు. వారిలో కొందరయితే శరీరం మీద పట్టుమని పది అంగుళాల బట్ట కూడా లేకుండా క్లబ్బుల్లో, ఫ్లబ్బుల్లో, బీచ్‌లలో తిరగడాన్ని స్త్రీ సంపూర్ణ స్వేచ్ఛకు తలమానికంగా తల పోస్తున్నారు. మహిళాభ్యుదయానికి పరా కాష్ఠగా పేర్కొంటున్నారు. చివరికి – స్త్రీ అంటే, ఒక అత్తరు వాసనకు లొంగి పొయే బలహీనురాలని, ఒక షేవింగ్ బ్లేడుకి, ఒక పల్లు తోముకునే పేస్ట్‌కి, బనీయన్‌కి పడిపోయే వట్టి విలాస వస్తువు అని బాహాటంగానే ప్రకటనలు చేస్తు న్నారు. ఇలాంటి ఆడ్స్‌ని కుటుంబ సభ్యు లందరూ కలిసి చూస్తూ ఎంజాయ్ చేయడం ఒక ఫ్యాషన్ అయిపోయింది. ఎంత విడ్డూరం!

ఓ నా చిట్టి చెల్లీ! ఇట్టి తోడేలు స్వభావం గల అడ్డ గాడిదలనా నువ్వు స్త్రీ విమోచనా ధ్వజవాహకులని మురిసిపోతున్నది? ఇటు వంటి వింత పశువుల్నా నువ్వు స్త్రీ జాతి అభ్యుదయ నేతలుగా ఎంచుతున్నది? శోచనీయం! నీ ప్రవర్తన మిక్కిలి విచార కరం!!

పరదా పాటించడం అంటే పురుడికి లొంగి ఉండటం అని నీకు చెప్పిందెవరు? **'పరదా ప్రమిదల కంచుకోట'** అన్న దేవుని మాటలు నీకు వినపడటం లేదా? లేక నువ్వేమన్నా విశ్వాసుల మాతలకన్నా ఒకింత పైమెట్టుకి చెందినదానవా? అసలు నీ ఉద్దేశ్యం ఏమిటి? మనుషుల్ని నఖశిఖ పర్యంతం తీర్చిదిద్దిన ఆ సృజన కారుడికి తెలీదా తన దాసులకు ఏం కావాలో?వారి మనస్తత్వాలు ఎలాంటివో? చూడు! స్వయంగా ప్రవక్త (స) వారి సతీమణులనుద్దేశించి అల్లాహ్ ఏమని సెలవిస్తున్నాడో:

"ప్రవక్తా! నీ సతీమణులకు, కుమార్తెలకు. ఇతర) ముస్లిం మహిళలకు వారు తమ పైటల (దుపట్టా)ను తమ ముఖాలపై కప్పుకోవాలని చెప్పు. ఇదే సరైన పద్ధతి. దీని వల్ల వారిని ఎవరైనా (ఏ దుష్టుడైనా) గుర్తించి వేధిస్తాడనే భయం ఉండదు. (స్త్రీల విషయంలో) అల్లాహ్ పరమ క్షమాశీలి, అమిత దయామయుడు".

(దివ్య ఖుర్‌ఆన్ – 33: 59)

ఏమిటి, దేహ పరదాదేముంది? మనసు కుండాలేగాని అంటున్నావా? చూడు దైవ ప్రవక్త (స) తన సతీమణులకు ఏమని హితవు చేస్తున్నారో!

విశ్వాసుల మాత హజ్రత్ ఉమ్మె సలమా (ర) కథనం– నేను దైవ ప్రవక్త (స) దగ్గర ఉన్నాను. ఆ సమయంలో ఆయన దగ్గర మైమూనా (ర) కూడా ఉన్నారు. అంతలో అబ్దుల్లా ఇబ్నె ఉమ్మె మక్తూమ్ అటుగా వచ్చారు. దైవప్రవక్త (స) మమ్మల్ని తెర వెనక్కి వెళ్ళిపోండని ఆదేశించారు. మేము సందేహపడుతూ – 'దైవ ప్రవక్తా! ఆయన అంధులు కారా? ఆయన మమ్మల్ని చూడలేరు, గుర్తు పట్టనూ లేరు కదా!' అని అడిగాము. అందుకాయన: **"మీరు కూడా అంధులేనా? మీరు ఆయన్ను చూడటం లేదా?"** అని అన్నారు.

(అబూ దావూద్)

మరో చోట ఇలా సెలవీయబడింది: **"అల్లాహ్ చూపుల చౌర్యాన్ని ఎరుగును. హృదయాలు దాచి ఉంచిన రహస్యాన్ని సయితం ఆయన ఎరుగును".**

(అల్ మోమినూన్: 19)

నిశ్చయంగా కళ్లూ, చెవులూ, మనస్సూ అన్నింటి విషయంలో విచారణ జరుగు తుంది". (ఇస్రా: 36)

(కాబట్టి) **"మీరు మాత్రం బహిరంగ పాపాలకు కూడా దూరంగా ఉండండి. రహస్య పాపాలకు కూడా దూరంగా మసలుకోండి". (ఈ హితవును పెడచెవిన పెట్టి) పాపకృత్యాలకు పాల్పడుతున్నవారు నిశ్చయంగా త్వరలోనే తమ పాపాలకు తగిన శిక్ష అనుభవిస్తారు".**

(అన్‌ఆమ్: 120)

చూశావా చెల్లీ! పరదా నువ్వన్నట్టు కేవలం మనస్సుకు సంబంధించినది కాదు. చూపుకు, శరీరానికి సంబంధించి నది కూడా. అలాగే కన్ను గీటడాలు, తొంగి చూడటాలు కేవలం పురుషులకు మాత్రమే హరామ్ అనుకోకు. స్త్రీలకు సయితం వాడి చూపులు, వేడి కవ్వింపు చర్యలు నిషిద్ధమే. ఇక ఎవరయితే పరదా మనస్సుకు సంబంధించింది అనంటారో వారి హృదయాలలో ఏదో వక్రత ఖచ్చితంగా ఉందని గ్రహించు. అది స్త్రీ జాతి మొత్తాన్ని నట్టేట్లో ముంచే సుడి గుండం అన్న సత్యం తెలుసుకో. ఆ మాట కొస్తే ఇస్లాం ఒక పురుడు మరో పురుషు నితో, ఒక స్త్రీ మరో స్త్రీతో ఒకే దుప్పట్లో ప్రక్క ప్రక్కనే పడుకోవడాన్ని సహించదు. మరలాంటప్పుడు స్త్రీ పురుషుల్ని విచ్చల విడిగా కలుసుకునే విష సంస్కృతిని, పాశ్చాత్య వెర్రిని సహిస్తుందా? చెప్పు. దైవ ప్రవక్త (స) ఇలా హితోపదేశం చేశారు:

"పురుషుడు ఇతర పురుషుని మర్మాయ వాలను చూడరాదు. స్త్రీ ఇతర స్త్రీ మర్మాయవాలను చూడరాదు. పురుషుడు మరో పురుషుని ప్రక్కన ఒకే దుప్పట్లో పడుకోరాదు. స్త్రీ మరో స్త్రీ ప్రక్కన నగ్నంగా ఒకే దుప్పట్లో పడుకోరాదు".

(ముస్లిం)

(మిగతాది 11వ పేజీలో)

telgo.indd 11 3/2/11 11:42 AM

సయ్యద్ అబ్దుస్సలాం ఉమ్రీ
abdussalamsyed@ymail.com


సత్యోపదేశంలో సిద్ధహస్తులు సత్యప్రవక్త ﷺ

శిక్షణ అనేది ఓ అద్భుత ప్రక్రియ. అది ఓ నిరంతర సాధన. ఏ మత గ్రంథంలో చూసినా గురువులు, శిష్యులు ఉన్నారు. గురుశిష్య పాత్రలు దాదాపు ప్రతి గ్రంథంలోనూ ఉన్నాయి. కాబట్టి ఇదేదో నూతన ప్రక్రియ కాదు. అది అన్ని కాలాల్లోనూ అన్నీ దేశాల్లోనూ పరివర్తనకి సంబంధించి అనాదిగా వస్తున్న ప్రక్రియ. శిక్షణ అనేది అందరికీ అవసరం. నిజం చెప్పాలంటే శిక్షణ వల్ల మనుషులే కాదు, జంతువులు, వృక్షాలు సయితం మారగలవు. శిక్షణని ఒక 'శిక్ష'గా కాకుండా ఒక రక్షగా భావించిన నాడు మనలో ఖచ్చితంగా మార్పు వస్తుంది. ఆ విషయాని కొస్తే మనం ప్రతినిత్యం ఏదో ఒక విషయ నేర్చుకుంటూనే ఉన్నాము. అది మంచి కావచ్చు, చెడు కావచ్చు. చెడుని విడిచి పెట్టి మంచినే ఎన్నుకుందాం. ఆ మంచినే పది మందికి పంచుదాం! అల్లాహ్ సయితం ఇటువంటి గుణాల్ని ప్రశంసిస్తున్నాడు: **"నా ప్రియ దాసులు విషయాన్ని శ్రద్ధగా వింటారు. విన్నదాంట్లోని మంచిని అవలంబిస్తారు".** (జుమర్: 18)

చేప పిల్లకు, తాంబేలు కుట్టికి తల్లి ఈత నేర్పదు. పక్షులకు తల్లి పక్షి ఎగరడం నేర్పదు. పులి పిల్లలకు పెద్దపులి ఎలా మాంసం తినాలో నేర్పదు. అవన్నీ సహజసిద్ధంగా అబ్బే లక్షణాలు. కానీ మనిషికి మాత్రం తల్లీ అన్నీ నేర్పుతుంది. చివరకు భాష కూడా. కాబట్టి మనలోని ప్రతి ఒక్కరికి శిక్షణ నందించటం, అందుకోవడం రెండూ ఎంతో అవసరం. ఆ మాటకొస్తే, ప్రవక్త మూసా (అ) అంతటివారే ఖిజర్ (అ) దగ్గరకెళ్ళి ఎన్నో విషయాలు నేర్చుకున్నారు. సహాబా ప్రవక్త (స) వారి వద్ద శిక్షణ పొందాకే మహా గొప్ప అద్భుతాల్ని ఆవిష్కరించగలిగారు. అయితే శిక్షణ ఇచ్చే వ్యక్తి వ్యక్తిత్వం శక్తివంతమైనదై, చెప్పవలసిన విషయాలను, చెప్పవలసిన సమయంలో, చెప్పవలసిన రీతిలో చెప్పగలిగితే ఆ శిక్షణ ఫలితం ఉంటుంది. అన్యధా అది కాస్తా బెడిసికొట్టే ప్రమాదమూ లేకపోలేదు.

'చెప్పేవాడికి వినేవాడు లోకువ' అన్నట్టు కాకుండా చెప్పదలచుకున్న విషయాన్ని సరైన పద్ధతిలో చెప్పగలిగితే, విన్న వారు ధన్యులవుతారు. జీవితాంతం దానికి కట్టుబడి ఉంటారు. భావి తరాలకి అందజేస్తారు. అలా బోధన చేసిన మహనీయులందరిలో అగ్రగణ్యులు అంతిమ దైవప్రవక్త ముహమ్మద్ (స), ఈ కారణంగానే ఆయన నోట జాలువారిన మాటల ముత్యాలు నిత్య సత్యాలై నేటికీ 150 కొట్ల మంది జనాభా జీవన విధానంలో అంతర్భాగమయ్యాయి. ప్రళయం వరకూ అవుతూ ఉంటాయి కూడా ఇన్షాఅల్లాహ్!

ఓసారి ప్రవక్త (స) వారి సతీమణుల ద్వారా ఆయన (స) గారి ప్రార్థనల గురించి తెలుసుకున్న కొందరు యువకులు – పాప రహితులైన ఆయనే ఇంతగా అల్లాహ్‌ను ఆరాధిస్తుంటే, పాపిష్టుల మయిన మనము ఆయనకన్నా అధికంగా దైవాన్ని ఆరాధించాలన్న నిర్ధారణకి వచ్చారు. "నేను జీవితాంతం రాత్రిళ్ళు మేల్కొని ప్రార్థన చేస్తాను" అని ఒకడంటే, "ఇకపై నేను జీవిత కాలంపాటు నిరాఘాటంగా ఉపావాసంతోనే గడుపుతాను" అని మరొకడన్నాడు. "నేనైతే అసలు స్త్రీల జోలికే వెళ్ళను. వారికి దూరంగా ఉంటాను. వివాహమే చేసుకోను" అని మూడో వాడన్నాడు.



ఇది తెలిసిన దైవ ప్రవక్త (స) సున్నితంగా వారిని మందలిస్తూ **"దైవ సాక్షి! అల్లాహ్ పట్ల భయభక్తుల విషయంలో నేను మీ అందరిలోకి అగ్రజుణ్ణి. అయినా నేను ఉపవాసాలూ ఉంటాను. వాటిని (అప్పుడప్పుడు) విరమిస్తాను కూడా. (జాగారం చేసి) ప్రార్థనలూ సలుపుతాను. (మేను వాల్చి) నిద్రపోతాను కూడా. అలాగే నేను స్త్రీలను వివాహం కూడా చేసుకుంటాను. (ఇక మీదట) ఎవరయితే నా విధానం (సున్నత్) పట్ల విముఖత చూపుతారో (అతిశయిల్లుతారో) వారు నావారు కాదు"** అన్నారు. (బుఖారీ, ముస్లిం)

ధర్మంలో ఇస్లామేతర పద్ధతులకు ప్రవేశం కల్పించాలని కొందరు భావించినప్పుడు వారి తప్పుడు ధోరణిని (ఆయన (స) సంస్కరించారు. ప్రవక్త (స) వారి ఈ చర్య వల్ల ఇస్లామీయ సంప్రదాయమంటే ఏమిటో, ఇస్లామేతర ఆచారం అంటే ఏమిటో సుస్పష్టంగా బోధ పడింది. ఆరాధనల్లోగానీ, దాన ధర్మాల్లోగానీ మధ్యే మార్గమే అన్ని విధాల శ్రేయోదాయకం అన్న విషయం విదితమయింది. ధర్మంలో కొత్త పోకడల్ని ప్రవేశపెట్టి అమలు పర్చడం వల్ల పుణ్యం లభిస్తుంది అన్న సంగతి అలా ఉంచితే పాపం మాత్రం ఖచ్చితంగా చుట్టుకునే ప్రమాదం ఉందని, అందు వల్ల ప్రవక్త (స) వారి విధానంలో సకల శుభశ్రేయాలు దాగున్నాయని వారికి అర్థమయింది.

ఉమర్ బిన్ అబీ సలమా (ర) తన గురించి ఇలా తెలియజేస్తున్నారు: "అది నా బాల్య సంఘటన. అప్పుడు నేను ప్రవక్త (స) వారి పోషణలో ఉండేవాణ్ణి. ఆ రోజు నేను అన్నం తినేటప్పుడు

telgo.indd 12 3/2/11 11:42 AM

నా చేయి పళ్ళెంలో ఇటుఅటూ తిరుగాడుతూ ఉంది. అది గమనించిన ప్రవక్త (స) (అవ్యాజానురాగం నిండిన స్వరంతో) 'బాబూ! అన్నం తినే ముందు మహోన్నతుడైన అల్లాహ్ నామాన్ని (బిస్మిల్లాహ్..) స్మరించు. కుడి చేత్తో తిను. నీకు దగ్గర ఉన్నదానిలోంచి తీసుకుని తిను' అని నాకు సత్యోపదేశం చేశారు. (బుఖారీ, ముస్లిం)

ఆ బాలుడి వల్ల తప్పు జరిగింది. భోజన మర్యాదలు అతనికి తెలియవు. పాపం పసివాడు కదా! ప్రవక్త (స) ఆ బాలుడ్ని దండించనూ లేదు. కోపంగా మందలించనూ లేదు. ఎంతో ప్రేమతో అతనికి భోజన మర్యాదల్ని నేర్పించారు. ఒకవేళ ప్రవక్త (స) నకారాత్మకంగా స్పందించి ఉంటే ఈ కథనం మరోలా ఉండేదేమో! ప్రవక్త (స) సకారాత్మకంగానే స్పందించి తగు రీతిలో నచ్చజెప్పారు కనుకే అబూ సలమా దాన్నో బాల్య సుమధుర స్మృతిగా నెమరువేసుకుని ఆనంద పరవశులవుతున్నారు.

కొన్ని సందర్భాల్లోనయితే – ప్రవక్త (స) ఏమీ అనకుండా సైగతోటి సత్యోపదేశం చేసేవారు. తప్పు చేసిన వ్యక్తి తన తప్పుని దిద్దుకునేవాడు కూడా. ఓసారి అంతిమ హజ్జ్ సందర్భంగా హజ్రత్ ఫజల్ బిన్ అబ్బాస్ (ర), వాహనం మీద ప్రవక్త (స) వారి వెనకాల కూర్చుని ఉన్నారు. అప్పుడు అందమైన ఒక స్త్రీ ఏదో పని మీద అక్కడికి వచ్చింది. హజ్రత్ ఫజల్ (నూనూగు మీసాల యువకుడు ఆమె అందానికి ముగ్ధుడై) కన్నార్పకుండా తీక్షణంగా ఆమెనే చూస్తున్నారు. ఆమె కూడా ఫజల్ (ర) గారిని తదేకంగా చూడసాగింది. మనోభావాలకు సంబంధించిన ఆ సున్నిత సన్నివేశంలో ప్రవక్త (స) సమయస్ఫూర్తితో వ్యవహరించి, తన చేయి మృదువుగా ఫజల గారి తలపై పెట్టి మెల్లగా ఆయన దృష్టిని మరో వైపు మళ్ళించారు. 'సమజ్ ఉన్నవాడికి సైగ చాలు' అన్నట్టు ఫజల్ (ర) గారికి తన తప్పు తెలిసిపోయింది. ప్రవక్త (స) వారి ఉత్తమ శిక్షణకి ఆయన పరవశించిపోయారు.

సైగలు కూడా మాట్లాడంలోకి వస్తాయి. దానినే మనం 'నాన్ వెర్బల్ కమ్యూనికేషన్' అంటాము. మాట్లాడటం, సైగలే కాకుండా మాట్లాడే స్వర తీరు కూడా సందేశాన్ని తారుమారు చేయగలదు. 'దయ చేయండి' అనే మాట నెమ్మదిగా అంటే 'రండి' అన్న భావం వస్తుంది. కాస్త గట్టిగా, కరకుగా, వ్యంగంగా 'దయ చేయండి' అంటే 'పొండి' అన్న అర్థం వస్తుంది. కాబట్టి మన మాట తీరు ఎలా ఉండాలో, ఎలా ఉండ కూడదో ఎప్పటికప్పుడు మనం సమీక్షించుకుంటూ ఉండాలి. అవసరమయితే దిద్దుబాట్లు చేసుకోవాలి. సమ్మోహన పరిచే విధంగా మాట్లాడగలితే, మన భార్యాపిల్లలు, బంధుమిత్రులే కాదు మనతోటి కార్మిక సోదరులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు సయితం మన అభిమానులవడం ఖాయం!

(పడతి ప్రగతి పథంలో పరదా...
7వ పేజీ తరువాయి భాగం)

అత్యంత శోచనీయమయిన విషయం ఏమిటంటే నేడు అదే నీతిమాలిన సంస్కృతిని ప్రింటింగ్ మీడియా, ఎలాక్ట్రానిక్ మీడియా మొదలగు ప్రసార సాధనాల ద్వారా విశ్వవ్యాప్తం చేసే సన్నాహాలు జరుగుతున్నాయి. అందునా ముఖ్యంగా ముస్లింలను టార్గెట్‌గా చేసుకుని ఈ కుట్ర పన్నడం జరుగుతుందన్నది గమనార్హం. పాశ్చాత్య తత్వం ఆవహించి, సైతాన్ పట్టిన నేతలు కూడా ఈ నీతిమాలినతనానికి, లజ్జా రాహిత్యానికి, ఫ్యాషన్, నవ నాగరికత, స్వేచ్ఛ అనే అందమైన పేర్లను ఆపాదిస్తున్నారు. వారి అసలు ఉద్దేశ్యం ఏమిటో స్వయంగా అల్లాహ్ మనకు తెలియ జేస్తున్నాడు:

"మిమ్మల్ని మీ ధర్మం నుండి మరలించే వరకూ వారు మీతో పోరాడుతూనే ఉంటారు. ఒకవేళ మీలో ఎవరయినా (వారి ప్రలోభాలకు లోబడి) తన ధర్మాన్ని వదలి తిరస్కారిగా మారి, చివరికి అదే స్థితిలో చనిపోతే మాత్రం అతని ఇహపరాల కర్మలన్నీ వ్యర్థమయి పోతాయి. ఇలాంటి ఉభయభ్రష్టులే నరకవాసులు. నరకంలో వారు (నానా యాతనలు అనుభవిస్తూ) ఎల్లకాలం పడి ఉంటారు". (బఖరా: 217)

నేడు ముస్లింల దుస్థితిని అభివర్ణిస్తూ ఓ కవి ఇలా అన్నాడు:

ఖుర్‌ఆన్ పాఠాన్ని మరచి ఉండకపోతే
ఈ గడ్డు రోజులు మనకొచ్చేవి కావు!
తత్వ శాస్త్రాన్ని, ఆంగ్ల సాహిత్యాన్ని కాచి వడబోసాము గానీ;
మరచి కూడా ఖుర్‌ఆన్ తెరచి చదివేందుకు ప్రయత్నించలేదు!!

ఓ నా చిట్ట చెల్లీ! ఇలాంటి దుష్ప్రేషలకు మనం దూరంగా ఉండాలి. ఒక విషయమై అల్లాహ్ మరియు దైవప్రవక్త (స) తీర్పు ఇచ్చేశాక మరో మాట మాట్లాడకుండా దానికి తలొగ్గి జీవించాలి. అందులోనే మనందరి శ్రేయం, క్షేమం, ప్రగతి, అభ్యున్నతి, ఉజ్వల భవిష్యత్తు దాగి ఉంది. ఖుర్‌ఆన్‌లో ఇలా ఉంది:

"అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త ఏదైనా వ్యవహారంలో ఒక నిర్ణయం చేసిన తర్వాత, ఇక దాన్ని గురించి విశ్వాసులయిన స్త్రీ పురుషులెవరికీ ఎలాంటి స్వంత నిర్ణయం తీసుకునే అధికారం లేదు". (అహ్జాబ్: 36)

"దీనికి భిన్నంగా ఎవరయితే అల్లాహ్‌కు మరియు ఆయన ప్రవక్తకు అవిధేయత చూపుతారో (తమ, ఇతరుల స్వంత నిర్ణయాలకు ప్రాముఖ్యనిస్తారో) వారు మార్గ భ్రష్టత్వంలో పడిపోయినట్టే". (అహ్జాబ్: 35)

"అయితే వారు (ఇహలోకంలోనే) పశ్చాత్తాపం చెంది తమ నడవడికను సరిదిద్దుకొని, అల్లాహ్‌నే గట్టిగా నమ్ముకొని, అల్లాహ్ కోసమే తమ ధర్మాన్ని ప్రత్యేకించుకుంటే – అలాంటివారు తిరిగి విశ్వాసులుగా పరిగణించబడతారు. త్వరలోనే అల్లాహ్ విశ్వాసులకు మహోన్నత ప్రతిఫలం ప్రసాదిస్తాడు". (నిసా: 146)

telgo.indd 13 3/2/11 11:43 AM

అబ్దుల్ మతీన్ ఉమ్రీ

ముస్లిం ధార్మిక విశ్వాసం

ప్రశ్న: అల్లాహ్ తప్ప ఇతరులకు మొక్కుబడులు చెల్లించడం ధర్మ సమ్మతమేనా ?

జవాబు: కేవలం అల్లాహ్‌కు మాత్రమే మొక్కుబడులు చెల్లించాలి.

ఖుర్‌ఆన్: ప్రభూ! నా గర్భంలోనున్న శిశువును నేను నీకు సమర్పించుకుంటున్నాను. అది నీ సేవకు అంకితం. నా ఈ కానుకను స్వీకరించు.(ఆలి ఇమ్రాన్: 35)

హదీస్: అల్లాహ్‌కు విధేయత చూపుతానని ఎవరైనా మొక్కుకున్నట్లయితే అతను ఆ మొక్కుబడి చెల్లించాలి. కాని ఎవరైనా దేవుని అవిధేయతకు సంబంధించి మొక్కుకుంటే, అతను ఆ మొక్కుబడిని చెల్లించాల్సిన అవసరం లేదు. (బుఖారీ)

ప్రశ్న: అల్లాహ్ తప్ప ఇతరుల కోసం జిబహ్ చేయడం ధర్మ సమ్మతమేనా ?

జవాబు: ధర్మసమ్మతం కాదు. ఎందుకంటే అది పెద్ద షిర్కు కాబట్టి.

ఖుర్‌ఆన్: నీవు నీ ప్రభువు కొరకే నమాజు చెయ్యి. ఖుర్బానీ కూడా ఇవ్వు.(అల్ కౌసర్:2)

హదీస్: ఇతరుల కోసం జిబహ్ చేసిన వ్యక్తిని అల్లాహ్ శపించాడు.(ముస్లిం)

ప్రశ్న: సమాధుల చుట్టు ప్రదక్షిణం చేయడం ధర్మసమ్మతమేనా ?

జవాబు: కేవలం కాబాగృహ ప్రదక్షిణం చేయడం ప్రవక్త(స) సంప్రదాయం.

ఖుర్‌ఆన్: వారు ఆ ప్రాచీన గృహానికి ప్రదక్షిణం చెయ్యాలి. (అల్ హజ్:29)

హదీస్: ఏడు సార్లు కాబా ప్రదక్షిణం చేసి, రెండు రకాతులు నమాజ్ చేసిన వ్యక్తికి ఒక బానిసకు విముక్తి ప్రసాదించిన పుణ్య ఫలం లభిస్తుంది. (ఇబ్నె మాజా)

ప్రశ్న: సమాధుల వైపునకు ముఖాన్ని త్రిప్పి నమాజ్ చేయడం ధర్మ సమ్మతం అవుతుందా?

జవాబు: సమాధుల వైపునకు ముఖాన్ని త్రిప్పి నమాజ్ చేయడం నిషిద్ధం.

ఖుర్‌ఆన్: నీవు ముఖాన్ని 'మస్జిదె హరామ్' వైపునకు త్రిప్పు. (అల్‌బఖర:144)

హదీస్: మీరు సమాధులపై గాని, సమాధుల వైపునకు ముఖాలను త్రిప్పి నమాజ్ చెయ్యకండి. (ముస్లిం)

ప్రశ్న: చేతబడి చేయడం గురించి ఎలాంటి ఆదేశం ఉంది?

జవాబు: చేతబడి చేయడం అవిశ్వాసానికి పాల్పడటమవుతుంది.

ఖుర్‌ఆన్: అసలు అవిశ్వాసానికి పాల్పడింది ప్రజలకు చేతబడిని బోధించే షైతానులే.(అల్ బఖర : 102)

హదీస్: వినాశకరమైన ఏడు విషయాలకు దూరంగా ఉండండి, (వాటిలో రెండు) అల్లాహ్‌కు భాగస్వాములుగా నిలబెట్టడం, చేతబడి చేయడం.



సత్కార్యాల పరిధి సువిశాలం

– మర్యమ్

పరమ పవిత్రుడైన అల్లాహ్ ఖుర్‌ఆన్‌లో ఎవరైతే విశ్వసించారో వాళ్ళకు స్వర్గం ఉందని చెప్పి అంతటితో ఆ వాక్యాన్ని ముగించలేదు. ఖుర్‌ఆన్‌లో ఎక్కడ గమనించినా **"ఇన్నల్లజీన ఆమనూ వ అమిలుస్సాలిహాత్....."** అని విశ్వాసం మరియు ఆచరణ – రెండింటిని కలిపి చెప్పాడు. అల్లాహ్‌ను విశ్వసించడమే కాకుండా ఆయన ప్రీతి కోసం మనం మంచి పనులు చేయడం కూడా అవశ్యమే. అలాంటి వారికే అల్లాహ్ స్వర్గం లభిస్తుందన్న శుభవార్త వినిపించాడు.

అల్లాహ్ మంచీ చెడు – రెండూ ఒకటి కావని స్పష్టపర్చాడు. సత్కార్యాలు చేసుకొని ఉంటే పరలోకంలో పర్వసానం మంచిగా ఉంటుంది. చెడు చేష్టలకు ఒడిగడితే దాని ప్రతిఫలం అక్కడ దారుణంగా ఉంటుందన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. అల్లాహ్ ఖుర్‌ఆన్‌లో ఈ విధంగా సెలవిస్తున్నాడు: "మంచి పనుల వైపుకు పరుగులు తీయండి. ఎవరైనా రవ్వంత సత్కార్యం చేసి వున్నా సరే దాన్ని అతను చూసుకుంటాడు. అలాగే రవ్వంత దుష్కార్యం చేసి వున్నా సరే దాన్ని అతను చూసుకుంటాడు. మీరు ఏ సత్కార్యాన్ని మీ కోసం ముందుగా పంపించుకుంటారో దానిని అల్లాహ్ వద్ద చూసుకుంటారు. అది చాలా శ్రేష్ఠమైనది. మరియు దాని ప్రతిఫలం చాలా పెద్దది".

నిష్కల్మషమైన మనసుతో చేసే ప్రతి పని ఒక సత్కార్యమేనని, ప్రతి సత్కార్యము ఒక పుణ్య కార్యమని మహా ప్రవక్త ముహమ్మద్ (స) చెప్పారు. ప్రవక్త తన అనుచరులకు సత్కార్యాలు చేయడానికి చాలా సులువైన మార్గాలు సూచించారు. మంచిని ఆదేశించడం ఒక సత్కార్యమే, చెడును నిరోధించటం కూడా ఒక సత్కార్యమే. దారి నుంచి బాధాకరమైన వస్తువును తొలగించటం కూడా సత్కార్యమే, సుబ్హానల్లాహ్ **(తస్బీహ్)** అనడం కూడా ఒక సత్కార్యమే, అల్‌హమ్దులిల్లాహ్ **(తహ్మీద్)** అనడం కూడా ఒక సత్కార్యమే, అల్లాహు అక్బర్ **(తక్బీర్)** అనడమూ ఒక సత్కార్యమే, లా ఇలాహ ఇల్లల్లాహ్ **(తహ్లీల్)** అనడం కూడా ఒక సత్కార్యమే, ఇద్దరి వ్యక్తుల మధ్య సయోధ్యకు ప్రయత్నిస్తే అదీ సత్కార్యమే. ఇద్దరి వ్యక్తుల మధ్య న్యాయం చేస్తే అది కూడా సత్కార్యమే. కాని ప్రదర్శనా బుద్ధితోనో, స్వార్థంతోనో చేసే ఏ పనికి కూడా అల్లాహ్ దగ్గర విలువ లేదు. ఒక్క మాటలో చెప్పాలంటే అల్లాహ్ ఆగ్రహానికి దూరంగా ఉండటమే సిసలైన సత్కార్యం.

telgo.indd 14 3/2/11 11:43 AM

ఎవరికి వారే యమునా తీరే!

– అబుల్ హసన్

మానవత్వం మంట గలిసిందా?
దానవత్వం మానవతకు మచ్చ తెచ్చిందా?
కొడుకులు పేల్చిన మాటల తూటాలకి
తల్లి హృదయం తల్లడిల్లింది
కన్న బిడ్డలపై ఆమెకు మమతెక్కువ
హిమగిరికన్నా ప్రేమ ఎక్కువ

నిశి రాత్రి సమయాన వెక్కి ఏడ్చే నాయనమ్మ
మనిషితనం, మంచితనం నాన్నలో మరుగైనందుకు
బామ్మ బోరున విలపిస్తూ నిట్ట నిలువునా నీరైపోతున్నది
ముష్కర మనస్తత్వం మేన మామలో తొంగి చూసినందుకు
ఆప్తులనేవారు అంతరిస్తున్న మన సభ్య సమాజంలో
ఎవరికి వారే యమునా తీరే అనక తప్పదు

విచ్చుకున్న విష కోరలు గల విష సర్పాల మధ్య
విసరబడ్డ వనితల విషాదాలు నిండిన నేత్రాలు
హృదయాకాశం చిల్లుపడి కుండపోతలా వర్షిస్తున్నాయి
రాతి బొమ్మను చేసినందుకు నిరక్షర కుక్షి
మాట రాని పక్షి అన్నందుకు

అందుకే –
ఓ త్యాగమయి తరుణీ! సుశీల భరణీ!!
మేలుకో! ఎదురీదడం నేర్చుకో!!

ఒక నాటిలా నువ్వు పుట్టు బానిస అనబడిన అబలవి కాదు
పురుష గ్రహం చుట్టూ పరిభ్రమించే ప్రమిదవీ కాదు
మానవ జీవన లోకంలో సగానివి నీవు
అనంతకోటి అనుభూతుల్లో సగం నీవి

మానవ జాతికి ప్రాణం పోసిన మహిళల్లారా!
బాధలు భరించే గుండెలు మాత్రమే కామని
సాంతం నివురు గప్పిన నిప్పుకణికలమని
మసి బారిన బ్రతుకులు మాత్రమే కామని
నిత్యం జ్వలించే అఖండ జ్వాలముఖులమని
వీర వనితలై కదలండి! సాహస కన్యలమని చాటండి!!

అభిలాష

గాడి తప్పుతున్న
మానవ బ్రతుకుల్ని
మహా ప్రవక్త (స)
బాటన నడిపించాలని!

కరువైపోతున్న
నైతిక విలువల్ని
వాడిపోతున్న
కరుణ కలువల్ని
మళ్ళీ మహా ప్రవక్త
హీతోక్తి జలంతో
ప్రాణం పోయాలని!

తాండవిస్తున్న
ఛండ తమస్సుల్ని
పెచ్చరిల్లుతున్న
పాశ్చాత్య సంస్కృతుల్ని
పెట్రేగుతున్న హంతకుల్ని
కన్నుమిన్నూ కానని
కామాంధుల్ని, కనక పిపాసుల్ని
చట్రం బిగించాలని
చట్టం శిక్షించాలని

నడ్డీ విరుస్తూ
పేదల బ్రతుకుల్ని
మంటల్లో మాడ్చుతున్న
వడ్డీ గడ్డి తినే
దొడ్డి నాయాళ్ళ
దారుణ హింసాచర్యలకు
చరమ గీతం పాడాలని
మరో వ్యవస్థకు
శ్రీకారం చుట్టాలని

పురి విప్పుతున్న
కలహా కుత్సితులు
విషం క్రక్కుతున్న
మత మౌఢ్యాలు
అస్పృశ్యతలు
అంటరానితనాలు
అల్లకల్లోలాలు
అంతమొందాలని
అంతిమ శ్వాస వదలాలని
మమతల ముత్యాలు అల్లి
శాంతి సౌరభాలు వెదజల్లాలని

telgo.indd 15 3/2/11 11:43 AM

– షేఖ్ ముహమ్మద్ బిలాల్

ద్వితీయ ఖలీఫా హజ్రత్ ఉమర్ (ర)

పేరు: ఉమర్ (అబూ హఫస్ అని కూడా పిలువబడేవారు).
బిరుదు: ఫారూఖ్–యె–ఆజం. ఫారూఖ్ అంటే మంచి చెడుల మధ్య విచక్షణ చేసే వాడని అర్థం. ఆజం అంటే ప్రధాన వ్యక్తి.
తండ్రి పేరు: ఖత్తాబ్
తల్లి పేరు: ఖన్తమ (హిషామ్ ఇబ్నె ముగైరా గారి కుమార్తె)
తాత పేరు: నఫీత ఇబ్నుల్ ఉజా
వంశం: ఖురైష్ తెగలోని బనూ అది అనే ఉప తెగకు చెందినవారు. ఉమర్ (ర) గారి తండ్రి ఆ తెగకు నాయకుడు కూడా. ఖురైష్‌లు ఆయన్ను ఎంతగానో గౌరవించే వారు. ఆయన వంశావళి ఎనిమిదవ సంతతిలో ప్రియ ప్రవక్త (స) గారి వంశంతో కలుస్తుంది. తెగవారి మధ్య తగాదాలు, విభేదాలు ఉంటే వాటి పరిష్కారనిమిత్తం ఖత్తాబ్ గారిని సంప్రదించే వారు.

పుట్టుక, బాల్యం

హజ్రత్ ఉమర్ (రజి) గారు క్రీ.శ. 582 లో మక్కా నగరంలో జన్మించారు. ప్రియ ప్రవక్త (స) గారికన్నా 13 సంవత్సరాలు చిన్నవారు. ఆయన కుటుంబ సభ్యులు సఫా–మర్వా కొండ ప్రాంతాల నడుమ ఉండేవారు. అరబ్బులు, వారి సంస్కృతి ననుసరించి హజ్రత్ ఉమర్ (రజి) గారు కూడా ఒంటెలు కాశారు. ఆయన తండ్రి తన సంతానం పట్ల కఠినంగా ప్రవర్తించే వారు. తండ్రి కఠినంగా ప్రవర్తించడం వల్ల ఆయనకు ఒక ప్రయోజనం కలిగింది. అదేమిటంటే అలుపెరుగని కష్ట జీవిగా తయారయ్యారు. సోమరితనానికి, నిర్లక్ష్య వైఖరికి అతీతం ఆయన జీవితం.

యవ్వనం

హజ్రత్ ఉమర్ (ర) గారికి బాల్యం నుండే మల్లయుద్ధం అంటే మహా ఇష్టం. వ్యాయామశాలకు వెళ్ళి కుస్తీ పట్లు నేర్చుకొని మల్ల యుద్ధ ప్రవీణులయ్యారు. మక్కా కు సమీపంలో 'ఉక్కాజ్' అనే మైదానంలో ప్రతి సంవత్సరం జరిగే పోటీలలో పాల్గొని తన నైపుణ్యాన్ని ప్రదర్శించి ప్రత్యర్థిని మట్టి కరిపించేవారు. అప్పటి ధీరగంభీరుల్లో అగ్ర గణ్యులుగా ఎంచబడేవారు.

ఆయన స్వయంగా కవి కాకపోయినా కవిత్వం పట్ల ఆసక్తి ఉన్న కారణంగా వివిధ కవుల కవితలను జ్ఞాపకముంచుకొనే వారు. ఆ రోజుల్లో అరబ్బుల్లో వంశ వృక్ష జాబితాలను కంఠస్థం చేయడం ఒక తప్పనిసరి విద్యగా పరిగణించబడేది. పూర్వీకుల పుట్టు పూర్వోత్తరాలన్నీ చకచకా చెప్పే విద్యను తన తండ్రి నుంచి పుణికి పుచ్చుకున్నారు.

సైనిక విన్యాసాల్లోని మెళుకువలన్నింటిపై పట్టు సంపాధించారు. ఇంకా క్షణాల్లో అశ్వంపై లంఘించి వాయువేగంతో దూసుకుపోతుంటే వాహనానికి, వాహకుడికి మధ్య తేడా కానరాకుండా పోయేది. ఏ మాత్రం అలసటలేకుండా జీనులేని అశ్వం పై వందల మైళ్ళ దూరం ప్రయాణం చేసే వారు.

విద్యావంతులు తక్కువగా ఉండే ఆరోజులలో హజ్రత్ ఉమర్ (రజి) గారు యుక్త వయసులోనే విద్యనభ్యసించారు. ఖురైష్ తెగలో 17మంది విద్యావంతులలో ఆయన ఒకరుగా ఎంచబడ్డారు. జీవన భృతి కోసం వ్యాపారం చేసేవారు. కానీ ఆయన స్వభావం రీత్యా ఆవేశపరులు కాబట్టి వ్యాపారంలో ఆయన అంతగా రాణించలేదు.

హజ్రత్ ఉమర్ (రజి) గారికి 23 సంవత్సరాల వయసు. ప్రవక్త (స) గారు బహిరంగంగా తౌహీద్ వైపుకు పిలుస్తున్న శుభతరుణం అది. అయితే ఉమర్ (రజి) గారు మాత్రం తాత మత్తాతల సాంప్రదాయాలకు వ్యతిరేకంగా ఒక్కమాట వినడానికైనా సిద్ధంగాలేరు. ఎవరైనా ఇస్లాం స్వీకరించారని తెలిస్తేచాలు వెంటబడివారిని అష్టకష్టాల పాలు చేసే వారు. ఒక రోజు ఒక బానిస మహిళ ఇస్లాం స్వీకరించిందని ఆమెను చితక బాదారు. ఇస్లాం స్వీకరించిన వారి పట్ల ఉమర్ (రజి), అబూజహల్‌ల ఆగడాలు ఎక్కువయ్యాయి. ప్రవక్త (స) గారు మాత్రం వారికి సన్మార్గం చూపించని అల్లాహ్‌ను వేడుకున్నారు.

మక్కా అవిశ్వాస నాయకులంతా కూడబలుక్కుని ప్రవక్త (స) గారిని చంపనంత వరకూ మక్కా ప్రజలకు మనశ్శాంతి ఉండదని ప్రసంగాల ద్వారా మక్కా వాసుల్ని రెచ్చగొట్టనారంభించారు. అది విని తీవ్ర ఉద్రేకానికి లోనయిన ఉమర్ (రజి) గారు చివాలున లేచి తళ తళ మెరుస్తున్న కరవాలం చేతబట్టి "నేను ముహమ్మద్‌ను చంపేస్తాను" అని ప్రతిజ్ఞ బూనారు. అలా చేస్తే నీకు 100 ఒంటెలు 40 వేల దీనార్లను కానుకగా ఇస్తామని అక్కడున్న నాయకులు మాటిచ్చారు. ఉమర్ (రజి) కరవాలాన్ని చేతబట్టి నడిచి వెళ్తున్నారు. దారిలో నయీమ్ ఇబ్నె అబ్దుల్లాహ్ (రజి) ఎదురయ్యారు. 'ఓ ఉమర్ అంతా క్షేమమేగా? ఎక్కడికి వెళ్తున్నావు?' అని అడిగారు. దానికి సమాధానంగా "ముహమ్మద్ సంగతి అటో ఇటో తేల్చడానికి వెళ్తున్నాను" అని అన్నారు. నయీమ్ (రజి) ఓ క్షణం ఆలోచించి 'మొదట నీ ఇంటి సంగతి సరి చేసుకో. నీ చెల్లెలు, బావగారు ముస్లిం లయ్యారు కదా!' అన్నారు. ఈ మాట విన్న ఉమర్ (రజి) గారికి ఎక్కడ లేని కోపం వచ్చింది. చెల్లి ఇంటికి చేరుకున్నారు. అక్కడ భార్యాభర్తలిద్దరూ ఖుర్‌ఆన్ పఠిస్తున్నారు. అన్నగారి రాక

telgo.indd 16 3/2/11 11:43 AM

గమనించిన చెల్లెలు ఖుర్‌ఆన్ ప్రతులను దాచేసింది. "మీరు ముస్లింలయ్యారని తెలిసింది" అని జవాబు కోసం ఎదురు చూడకుండా ఇద్దరినీ పిడికిళ్ళతో కొట్టడం ప్రారంభించారు. దాంతో ఇద్దరూ రక్త సిక్తమయ్యారు. చెల్లెలు కూడా కోపంతో 'నీవు మమ్మల్ని చంపేసినా సరే, మేము ఇస్లాం నుండి వెనుదిరిగే ప్రసక్తేలేద'ని చెప్పింది. ఈ మాట విన్న ఉమర్ (రజి) గారిపై పిడుగు పడినట్లయ్యింది. చెల్లెలి శరీరం నుండి రక్తం కారడం చూసి కొంత చల్లబడ్డారు. "ఇప్పుడు మీరేం చదువుతున్నారు? నాకు కాస్త చూపించండి" అన్నారు. ముందు స్నానం చేసి రండి అంది చెల్లెలు ఫాతిమా (ర). వచ్చాక – ఖుర్‌ఆన్ ప్రతులు (సూర తాహా మొదటి ఆరు ఆయతులను) ఆయన కందించారు.

ఉమర్ (రజి) గారు చదవటం మొదలెట్టారు. చదివేకొద్దీ ముఖ కవళికలు మారి కళ్ళల్లో అశ్రువులు నిండాయి. అధరాలు అదురుతున్నాయి. "ఇందులో ఎన్ని మంచి మాటలున్నాయి!" అని అన్నారు. వెంటనే ప్రవక్త (స) గారి దగ్గరకు చేరి చేతిపై చెయ్యి వేసి కలిమా చదివి ముస్లిం అయ్యారు. ప్రవక్త (స) గారి దుఆ అల్లాహ్ స్వీకరించాడు. అల్లాహు అక్బర్ నినాదాలతో ఆ ప్రాంత మంతా మారు మ్రోగింది. క్షణాలలో ఈ వార్త మక్కా అంతటా వ్యాపించింది. అవిశ్వాసుల పాదాల క్రింది భూమి కంపించినట్ల య్యింది.

ఫారూఖ్ బిరుదు

ఉమర్ (రజి) – 'మనం రహస్యంగా నమాజు చేయడం దేనికి కాబాకెళ్ళి బహిరంగంగా నమాజు చేద్దాం' అంటూనే కాబా గృహానికి చేరుకున్నారు. ఉమర్ (రజి). తాను ఇస్లాం స్వీకరించి నట్లు బహిరంగంగా ప్రకటించారు. ఎవరైనా నన్ను అడ్డుకోదలిస్తే అడ్డుకోవచ్చని సవాల్ విసిరారు. అప్పుడు ప్రవక్త (స) గారు ఉమర్ (రజి) గారికి ఫారూఖ్ అనే బిరుదును ఇచ్చారు. అప్పటి నుండి ఉమర్ ఫారూఖ్‌గా ఖ్యాతికెక్కారు.

హిజ్రత్

బహుదైవారధకులు హిజ్రత్ ఉమర్ (రజి) గారిని సైతం వదలలేదు. చివరకు ముస్లింలను మదీనాకు వలస పోవలసింది గా అల్లాహ్ అనుమతించాడు. ప్రవక్త (స) గారు దైవాదేశాన్ని ప్రియ సహచరులకు వినిపించారు.

ప్రవక్త (స) గారి అనుమతి లభించగానే రహస్యంగా ముస్లింలు వలస పోవటం ప్రారంభించారు. చివరికి ఉమర్ (రజి) గారి వంతు రానే వచ్చింది. ఆయన ముందుగా కాబాకు వెళ్ళి తవాఫ్ చేసి నమాజ్ చదువుకున్నారు. "ఓ ఖురైషు ప్రజలారా! నేను మదీనాకు వలస వెళ్తున్నాను. నా వెంట నా సోదరుడు, అతని కుమారుడు, అల్లుడు, స్నేహితులు న్నారు. మీలో ధైర్యం ఉంటే నన్ను అడ్డు కొని చూపించండి!" అన్నారు. అవిశ్వాసులు కళ్ళప్పగించి చూస్తూ నిలబడటం తప్ప ఏమీ చేయలేని పరిస్థితి. అడ్డుకునే ధైర్యం గాని, సాహసంగాని ఎవరిలోనూ లేదు. ఉమర్ (రజి) గారు వారి మధ్యనుండే వరుసలను చీల్చుకుంటూ మదీనా వైపుకు ప్రయాణమయ్యారు.

అజాన్ పిలుపు

ప్రవక్త (స) గారు మదీనా చేరుకున్న తర్వాత మస్జిద్ నబవి నిర్మాణం తర్వాత ప్రజలను నమాజు వైపుకు ఎలా పిలవాలి అన్న మీమాంస ఎదురయ్యింది. ఒక్కొక్కరు ఒక్కో సలహా ఇచ్చారు. మరుసటి రోజు ఉమర్ (ర) గారు ఇలా అన్నారు: నేను రాత్రి ఒక కలగన్నాను. కలలో ఒక వ్యక్తి ఇలా పిలుస్తున్నాడు. **"అల్లాహు అక్బర్, అల్లాహు అక్బర్..."** అదే కల పలువురు చూసినట్లు పేర్కొన్నారు. ఈ పలుకులే నేటి నుండి మనం అజాన్‌లో ఉపయోగిస్తున్నాము అని ప్రవక్త (స) సెలవిచ్చారు. ఇంతటి మహోన్నతమైన సలహా ఇచ్చి ప్రవక్త (స) మనసులోనూ, విశ్వమంతటి విశ్వాసుల హృదయాల లోనూ చిరస్థాయిగా నిలిచిపోయారు.

ప్రవక్త (స) గారి పట్ల ప్రేమ

ఉమర్ (రజి) ఇస్లాం స్వీకరించక ముందు ప్రవక్త (స) అన్నా, ముస్లింలు అన్నా అగ్గిమీద గుగ్గిలం అయ్యేవారు. ఇస్లాం స్వీకరించిన తర్వాత ప్రవక్త (స) అంటే ఏనలేని ప్రేమ. ఆయన ఆజ్ఞాపించడమే ఆలస్యం వెంటనే అమలు పర్చే వారు. ప్రవక్త (స) వారి ఆజ్ఞే ఆయనకు శిరోధార్యం. తన సిరిసంపదలను ఇస్లాం కోసం సంతోషంగా ఖర్చు చేసేవారు. ప్రవక్త (స) కాలంలో జరిగిన అన్ని యుద్ధాలలో పాల్గొని అవిశ్వాసులతో పోరాడారు. ఇస్లాం కోసం తన ప్రాణాన్ని అర్పించడానికైనా వెనుకాడేవారుకాదు. ప్రియ ప్రవక్త (స) గారికి ఒక ముల్లు గుచ్చుకుంటే కూడా భరించలేనంతటి వీరాభిమాని అయ్యారు. తన కూతురైన హఫ్సా (రజి)ను ప్రవక్త (స) గారికిచ్చి వివాహం జరిపించారు. (ఈమెకు ముందుగా హుజైఫ (రజి)తో వివాహం జరిగింది. ఉహద్ యుద్ధంలో ఆయన అమరగతులయ్యారు).

హిజ్రీ శకం 7వ సంవత్సరంలో యూదులతో జరిగిన యుద్ధంలో లభించిన యుద్ధ సంపదను ప్రవక్త (స)గారు యుద్ధవీరులకు పంచిపెట్టారు. హజ్రత్ ఉమర్ (రజి) గారికి వచ్చిన వాటాను దైవ మార్గంలో వక్ఫ్ చేశారు. అంతవరకు లేని బైతుల్‌మాల్ ఏర్పాటు (మొట్టమొదటిగా తన సంపదను ఇచ్చి) చేసి చరిత్రలో చిరస్మరణీయులయ్యారు.

ప్రవక్త (స) మరణానంతరం అబూ బకర్ సిద్దీఖ్ (రజి) గారికి ముఖ్య సలహాదారుడిగా ఉంటూ కుడిభుజంగా వ్యవహరించారు. ఆయన శక్తి సామర్థ్యాలను, తెలివితేటలను గమనించిన అబూ బకర్ (రజి) గారు ఆయన్ను సంప్రదించకుండా ఏ నిర్ణయం తీసుకునేవారు కాదు. తన తర్వాత ఉమర్ (రజి) గారిని ఖలీఫాగా ఎన్నుకోవలసిందిగా మేధావి వర్గానికి సలహా ఇచ్చారు. అలాగే ఉమర్ (రజి) గారికి మృదుత్వాన్ని ప్రసాదించమని దుఆ చేశారు. అబూ బకర్ (రజి) గారి తర్వాత ఉమర్ (రజి) గారు ఖలీఫాగా ఎన్నుకోబడ్డారు. **(సశేషం)**

telgo.indd 17 3/2/11 11:43 AM

టిఎమ్ఎ ఆధ్వర్యంలో విహార యాత్ర

01-01-2011 వ తేదీ శనివారం కువైట్‌లోని లూలూ మస్జిద్‌లో తెలుగు ముస్లిం అసోసియేషన్ (టిఎంఎ) వారు ఓ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీ ముహమ్మద్ హనీఫ్ గారు గత 25 ఏండ్లుగా సోసైటీ అందించిన సేవలను వివరించారు.

మౌలానా సనావుల్లాహ్ ఉమ్రీ గారు ఇస్లాం చూపే జీవన విధానం అన్న అంశంపై ప్రసంగించారు. నెలవంక మాజీ గౌరవ సంపాదకులు శ్రీ ముహమ్మద్ అజీజుర్రహ్మాన్ గారు ప్రసంగిస్తూ ఒక వ్యవస్థలో పని చేసే కార్యకర్తల్లో ఉండాల్సిన లక్షణాల్ని విపులీకరించారు. మౌలానా షేఖ్ అబ్దుస్సలామ్ ఉమ్రీ, యాసీన్ ఖాసిమీ, సోదరులు రియాజ్ అహ్మద్, తదితరులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఆటల పోటీల బాధ్యతను సోదరులు షౌకత్ అలీ ఖాన్ చేపట్టగా, క్విజ్ ప్రోగ్రామ్ మౌలానా సయ్యిద్ అబ్దుస్సలామ్ ఉమ్రీ నడిపారు. అనంతరం టిఎంఎ తరఫున విజేతలకు బహుమతులు ప్రదానం చేయబడ్డాయి. చివరల్లో న్యామతుల్లాహ్ గారు అందరికీ ధన్యవాదాలు తెలిపారు.





IPC
لجنة التعريف بالإسلام
ISLAM PRESENTATION COMMITTEE
جمعية النجاة الخيرية

ఆసిమా బ్రాంచ్ విహార యాత్ర

28-01-2011 వ తేదీ శుక్రవారం నాడు ఐపిసి తెలుగు విభాగం విహార యాత్రను నిర్వహించింది. 20 మంది ముహ్తదీన్‌లు పాల్గొన్న ఈ విహారంలో ఆటల పోటీలు జరిగాయి. ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమంలో "సముద్రంలో దేవుని సూచనలు" అన్న అంశంపై నెలవంక ఎడిటర్ మౌలానా సయ్యిద్ అబ్దుస్సలామ్ ఉమ్రీ గారు ప్రసంగించారు. చివరిలో అందరికీ నిండు హృదయంతో కృతజ్ఞతలు తెలుపుకున్నారు.








telgo.indd 18 3/2/11 11:43 AM



– షేఖ్ సలీమ్ జామయి

ధర్మసేవ మనందరి బాధ్యత

ధర్మసేవ చాలా గొప్ప కార్యం. ఈ పుణ్య కార్యాన్ని చేపట్టినవారు చాలా అదృష్ట వంతులు, వారి గురించి ఖుర్‌ఆన్ మరియు హదీసు గ్రంథాలలో మంచి ప్రస్తావనే వచ్చింది. వారు ప్రపంచ మానవులందరిలో ఉత్తములు అని కూడా అల్లాహ్ తెలియజేశాడు. ధర్మసేవ కొందరు ధనంతో, కొందరు కలంతో, కొందరు గళంతో, ఇలా చాలా రకాలుగా చేస్తూ వుంటారు. కాని షైతాను దైవభక్తులను కొన్ని అపోహాలకి గురి చేసి ఈ గొప్పకార్యాన్ని చేయనీయకుండా అడ్డుపడుతూ వుంటాడు. షైతాను అల్లిన వలలో చిక్కుకుని చాలా మంది ఈ పుణ్యాన్ని సంపాదించుకోలేపోతు న్నారు.

షైతాను విసిరే వలల్లో మొదటిది: ధర్మసేవ చేయటానికి కొంతమంది మతగురువులు ప్రత్యేకంగా నియమించబడివున్నారు, వారు మాత్రమే ఈ పుణ్యకార్యం చేయాలి, మిగితావారి మీద ఈ బాధ్యత లేదు అని నమ్మబలకడం. చాలా మంది అతడు విసిరిన వలల్లో చిక్కుకొని ఉండటం మనం గమనిస్తాం. ఇది ఒక అపోహ మాత్రమే, వాస్తవానికి ధర్మసేవ కొందరు వ్యక్తులు చేస్తూ ఉన్నప్పటికీ, విశ్వాసులందరూ వారి శక్తి మేరకు ఈ మహా కార్యాన్ని చేయాలని సూర యాసీన్‌లో అల్లాహ్ మానవులకు తెలియజేసిన ఒక సంఘటన ద్వారా రుజువవుతుంది.

ఒక జాతి ప్రజల దగ్గరకి అల్లాహ్ ఇద్దరు ప్రవక్తలను ధర్మ ప్రచారం చేయటానికి పంపించాడు. ఆ జాతి ప్రజలు వారిని తిరస్కరించారు. తరువాత అల్లాహ్ తన దయతో మూడో ప్రవక్తని కూడా వాళ్ళ దగ్గరికి పంపించాడు. ఆ జాతి ప్రజలు ఆయన్ను కూడా నమ్మలేదు. ముగ్గురు దైవ ప్రవక్తలు అక్కడ ధర్మసేవ చేస్తూ వుండగా ఆ జాతి ప్రజలలో నుండి ఒక విశ్వాసి జనం ముందుకు వచ్చి "ఓ నాజాతి ప్రజలారా! దైవ ప్రవక్తలను విశ్వసించండి, వారికి విధేయత చూపండ"ని ధర్మ ప్రచారం చేయసాగాడు. దైవప్రియత ముయిన ముగ్గురు ప్రవక్తల ముందు నేనెంతటివాడిని, వారుండగా నేనెందుకు ఈ పని చేయాలి? నా మీద ఈ బాధ్యత లేదు కదా! అని ఆ విశ్వాసి అనుకో లేదు. అవకాశం దొరికిన వెంటనే అతను ధర్మసేవ కొరకు తన ప్రయత్నం తాను చేశాడు.

ఆ జాతి ప్రజలు మూర్ఖత్వాన్ని ప్రదర్శిస్తూ ఆ విశ్వాసిని కొట్టి చంపారు. ఆ భక్తుడు దైవరాజ్యంలో చేరగా అల్లాహ్ అతనికి నీవు (డైరెక్ట్‌గా) స్వర్గానికి వెళ్ళిపో అని చెప్పాడు. ఆ దైవభక్తుడు స్వర్గంలో ప్రవేసిస్తూ (ప్రవక్త మాటలను విశ్వసించి ధర్మసేవ చేసిన కారణంగా నాకు స్వర్గం లభిస్తుందన్న) ఈ విషయం నాజాతి ప్రజలకు తెలిస్తే ఎంత బాగుండు! అని చెప్పుకోసాగాడు. అలా స్వర్గానికి మనం మాత్రమే వెళ్ళాలనుకోవడం మంచిది కాదు. మనతో పాటు ప్రజల్ని తీసుకెళ్ళాలని తపన మనందరిలోనూ ఉండాలి.

దైవ భక్తులకు షైతాను గురి చేస్తున్న రెండవ అపోహ ఏమిటంటే మీరు కొన్ని తప్పులు చేస్తున్నారు. తప్పులు చేస్తూ ధర్మసేవ ఎలా చేస్తారు? ధర్మ సేవ పాపరహితులు మాత్రమే చేయాలి అన్నది. దైవ భక్తులయిన అబూమిహ్‌జన్ అస్సఖీ (ర) గారి జీవితంలో సంభవించిన ఒక సంఘటన మనం తెలుసుకుంటే ఇది కేవలం భ్రాంతి మాత్రమే అని అర్థమై పోతుంది. అబూమిహ్‌జన్(ర) గారికి ఒక దురలవాటు వుండేది. ఆయన సారాయి త్రాగేవారు, ఈ తప్పు చేసిన కారణంగా ఆయనకు అనేకసార్లు శిక్ష విధించారు. అయినా త్రాగడం మానుకోలేకపోతున్నారు ఆ రోజుల్లో ఖాద్సియా యుద్ధం సంభవించింది. ఆ యుద్ధంలో అబూమిహ్‌జన్ (ర) గారు కూడా పాల్గొనటానికి వెళ్ళారు. యుద్ధమైదానంలో శత్రు సైన్యం ముందు నిలబడుతున్న సమయంలో కూడా ఆయన త్రాగిన మైకంలో వున్నారు. అప్పటి సేనాధిపతి అయిన సాద్ (రజి) గారు ఆగ్రహించి **"ఇతనికి బేడీలు వేసి యుద్ధంలో పాల్గొననీయకుండా బంధించండి; ఇదే ఇతనికి శిక్ష"** అని ఫర్మానా జారి చేసారు. అకస్మాత్తుగా సాద్(రజి) గారి ఆరోగ్యం క్షీణించింది, నిలబడలేని స్థితి. ఆయనగారిని ఒక ఎత్తైన ప్రదేశంలో కూర్చొని యుద్ధమైదానాన్ని వీక్షించే సౌకర్యం కల్పించారు సమరయోధులు. యుద్ధం మొదలయింది, శత్రు సైన్యం దైవధర్మాన్ని తుడిచి వేయాలని ప్రయత్నిస్తున్నారు. విశ్వాసులు దైవధర్మాన్ని రక్షించటానికి ప్రాణాలు ఆర్పించి స్వర్గానికి చేరుతున్నారు.

(మిగాతాది 20వ పేజీలో)

telgo.indd 19 3/2/11 11:43 AM



ముహమ్మద్ అజీజుర్రహ్మాన్

మౌలానా తఖీయుద్దీన్ గారి దూరదృష్టి





1989 అక్టోబరు నాటి సంగతి – నేను హైదరాబాదులో 'మజ్లిసె ఇషాఅతె ఇస్లాం' ఆధ్వర్యంలో మౌలానా తఖీయుద్దీన్ గారి సహచర్యంలో తెలుగు అనువాదకునిగా పని చేస్తున్న రోజులవి. ఒరోజు మౌలానా గారు ఆఫీసుకు వచ్చి, "కువైట్‌లో వేలాది మంది తెలుగు సోదరులున్నారు. అందులోనూ కడప జిల్లాకు చెందిన కార్మికులు మరీ ఎక్కువగా ఉన్నారు. అందుకే నువ్వు ఒకసారి నాతో కువైట్‌కి రావాలి. ఆ సోదరులతోమీట్ అవ్వాలి. తెలుగు భాషలో వారికి ధార్మిక విషయాలు బోధించాలి. నీ కువైట్ టూర్ భవిష్యత్తులో సత్ఫలితాల్నిస్తుందన్న నమ్మకం నాకుంది" అని చెప్పినప్పుడు ఆయన మాటల్ని నేను చాలా తేలిగ్గా తీసుకున్నాను. కాని మౌలానా పట్టు పట్టి మరీ నా పాస్ పోర్టు తయారు చేయించారు. ఆయన ప్రోద్బలంపైనే నేను మొట్ట మొదటిసారిగా–1990 ఏప్రిల్‌లో – కువైట్‌కు విజిట్‌పై వచ్చాను. అంటే సద్దాం హుసైన్ రాకకు సరిగ్గా నాలుగు నెలలు ముందన్న మాట!

రమజాన్ మాసమది. కువైట్‌లో మేమున్న ఏడు రోజులూ ఏడు గంటల్లా గడిచిపోయాయి. కారణం వందలాది మంది తెలుగు సోదరులు చూపిన ఆత్మీయతే. అంతకుముందు నేను వారినిగానీ, వారు నన్నుగానీ చూడలేదు. కాని 'గీటురాయి' వార పత్రికలో నేను వ్రాసిన వ్యాసాల ద్వారా, రాజకీయ విశ్లేషణల ద్వారా వారందరికీ నేను చిరపరిచితుణ్ణే. మిత్రులు అహ్మద్ (నెల్లూరు) గారైతే వారం రోజులూ మమ్మల్ని మంచిగా చూసుకుంటూ వెన్నంటే ఉన్నారు. ఇజ్తెమాలు, ఇఫ్తార్ విందులు, ప్రముఖులతో పరిచయాలతోనే 5 రోజులు గడిచిపోయాయి. అంతలోనే కడప ఇస్లామిక్ సొసైటీ నాయకులు జనాబ్ ఇస్హాఖ్ అలీ గారు తమ సహచరులతో వచ్చి 'రేపు మీరిద్దరికీ మా సొసైటీ తరఫున ఇఫ్తార్ దావత్ ఉంది. దాహియా మస్జిద్‌లో తెలుగు సోదరులు పెద్ద సంఖ్యలో వస్తారు, కాబట్టి తెలుగులో మీ ప్రసంగం పెట్టాము"ని చెప్పారు.

శుక్రవారం సాయింత్రం 5:00 గంటలకు దాహియాలోని మస్జిద్‌కు చేరుకున్నాము. మౌలానా బద్రుల్ హసన్ ఖాస్మీ గారు ఇమాముగా ఉన్న మస్జిద్ అది. దాదాపు 400 మంది తెలుగు సోదరులు అప్పటికే అక్కడ గుమిగూడి ఉన్నారు. 'రమజాన్ శుభాలు' అన్న అంశంపై నలభై నిముషాలు తెలుగు ఉపన్యాసం ఇచ్చాను. కువైట్‌లోని ఒక మస్జిద్‌లో తెలుగు భాషలో తొలి సారి చెయ్యబడిన ధార్మిక ప్రసంగం అదేనని అక్కడి మిత్రులు చెప్పినప్పుడు నాకు కలిగిన సంతోషం అంతా ఇంతా కాదు. ఇఫ్తార్ చేశాము, మగ్రిబ్ నమాజ్ కూడా చేశాము. అభిమానులంతా చుట్టు ముట్టారు. ఆ సందడిని గమనించిన మౌలానా తఖీయుద్దీన్ గారు "ఈ రాత్రి నువ్వు వీళ్ళతోనే ఉండు. తెలుగు భాషలో చేయాల్సిన ధార్మిక సేవల్ని గురించి సొసైటీ వారితో చర్చించు" అని చెప్పి వెళ్ళిపోయారు.

ఇస్హాఖ్ సాబ్ నన్ను దాహియాలోని తన ఫ్లాటుకు వెంట బెట్టుకొని వెళ్ళారు. తరావీహ్ నమాజ్ తరువాత మరోసారి సమావేశమై రాత్రి 12 గంటల వరకూ ఎంతో ఆహ్లాదకర వాతావరణంలో పిచ్చాపాటీ మాట్లాడుకున్నాం. ధార్మిక గేయాలు పాడుకున్నాం. ఈ విధంగా చమురు నేలతో ఏర్పడిన ఈ అనుబంధమే భవిష్యత్తులో ఓ మహత్కార్యానికి అంకురార్పణ కాగలదని ఎవరికి తెలుసు? అల్లాహ్ తలచినది జరిగి తీరుతుంది. కాని నిర్మాణాత్మక దృష్టితో ముందుకు పోవటం మన బాధ్యత. మహనీయులు ఎప్పుడూ దూరదృష్టితో ఆలోచిస్తారు, ఈ సందర్భంగా మర్హూమ్ మౌలానా తఖీయుద్దీన్ గారి దూరదృష్టిని నేను మరువలేను.

telgo.indd 20 3/2/11 11:43 AM

- అబుల్ తాసన్

నేటి బాలలే రేపటి పౌరులు - 11



అందరూ పదండి. వెళ్ళి ఆ పుంపు దగ్గర చేతులు కాళ్ళు శుభ్రంగా కడుక్కొని రండి. హసన్, హుసైన్ మీరిద్దరు 'దస్తర్ఖాన్' పర్చి ముర్మురాలు, మిక్చర్స్ పెట్టండి. రాపె-నాఫె మీరిద్దరు వెళ్ళి నీళ్ళు పట్టుకు రండి. నేను 'గిఫ్ట్స్' పని చూస్తాను అని తలా ఒక పని అప్పగించి తానూ పనిలో నిమగ్నమయ్యాడు అలీ. పిల్లందరూ వచ్చి దస్తర్ఖాన్‌పై కూర్చున్నారు. భోంజేయక ముందు 'బిస్మిల్లాహి వ అలా బరకతిల్లాహ్' చెప్పాలి. కుడి చేత్తో తినాలి. మధ్య నుండి కాకుండా ఒక ప్రక్క నుండి తినాలి. తిన్న తర్వాత 'అల్లాహుమ్మ బారిక్ లనా ఫీహి వ జిద్‌నా మిన్హు' అని అల్లాహ్ కృతజ్ఞతలు తెలుపుకోవాలి అని వారికి అర్థమయ్యే రీతిలో భోజన మర్యాదలు చెప్పాడు అలీ.

ఆ తర్వాత 'పట్టుకోండి చూద్దాం' ఆట కూడా ఆడారు. 'హయ్యా అలస్సలాహ్' (రండీ నమాజు వైపునకు) అన్న జుహర్ అజాన్ విన్పించింది. ఆటలన్నింటికి పులిస్టాప్ పెట్టి నమాజుకి బయలు దేరారు పిల్లలు. దైవ సమక్షంలో ఎంతో వినయ వినమ్రతలతో నిలబడాలి అన్న అలీ హిత బోధ దృష్ట్యా ఎంతో అణుకువతో, భక్తితో నమాజు పూర్తి చేశారు. తీరా ఇంటికి బయలు దేరేటప్పుడు తోట యజమాని రహ్మాన్ భాయి వచ్చాడు. అస్స లాము అలైకుమ్ చాచా జాన్! వ అలై కుముస్స లామ్. రహ్మాన్ భాయి! తోటలో పిక్‌నిక్ కోసం అనుమతినిచ్చినందుకు ధన్యవాదాలు అన్నాడు అలీ. అలీ భాయి మీరు కూడా... మీరు ఎప్పుడు అనుకుంటే అప్పుడు రావచ్చు. ఫీ అమానిల్లాహ్ అన్నాడు.

అలీ ఇంటికెళ్ళి కాస్త భోంచేసి హాలు మధ్యన ఉన్న బల్లపై మేను వాల్చాడు. నిద్రలోకి జారుకున్నాడు. దూరాన మసక మసకగా ఒక ఆకారం కనబడుతోంది...! ఎవరయి ఉంటారబ్బా? అని అలోచిస్తున్నాడు అలీ. చుట్టూ ఆవరించి ఉన్న నిశ్శబ్దాన్ని ఛేదిస్తూ... 'నేను బ్రదర్! ఏమిటి గుర్తు పట్టలేదా? ఇవాళ పెద్ద యుద్ధమే చేయించేవాడివి. ఎందుకయ్యా నీకీ ఆటలూపాటలు? మానేసెయ్యి! వీళ్ళు భయభక్తులు లేకుండా పెరిగిన జనం! వట్టి పోకిరి మూక అనుకో! వీళ్ళను పాఠశాలలో నాలుగు గోడల మధ్య బంధించి ఉంచాలి. పాఠాలు చదివించాలి. వల్లె వేయించాలి. గుంజిళ్ళు తీయించాలి.. నువ్వు వీరిని ఇలా స్వేచ్ఛగా వదిలేస్తే ఒకరి మీద ఒకరు రాళ్ళు విసురుకుంటారు. తలలు పగలగొట్టుకుంటారు. రోజూ వీధుల్లో ఏం జరుగుతుందో నీకు మాత్రం తెలియదా?

అలీ చెప్పాడు - ఆటలు మన అవసరాలు. ఆటలకూ శీల నిర్మాణానికి మధ్య అవినాభవ సంబంధం ఉంది. ఆటలంటే అర్థం నడత, మంచి నడత. ప్రమాదం వస్‌ఏ వచ్చింది కాని వాళ్ళకు ఆటల నియమ నిబంధనలు తెలియ జేశాను. ఆటలంటే అర్థం చెప్పాను. నమాజు మరియు భోజన మర్యాదలు కూడా నేర్పాను. ఇంకా నేర్పుతాను. భయంతోనూ, ఒత్తిడితోనూ కాకుండా హృదయంలోంచి స్వయంగా ఉత్పన్నమయ్యేటు వంటి యదార్థమైన క్రశిక్షణ యొక్క మహిమనూ, శక్తినీ తెలియపరుస్తాను.

కాని అతని ఉపన్యాసం 'నఫ్సె అమ్మారా' ముందు బోర్లించిన కుండ మీద నీళ్ళు పోసినట్లయింది. బ్రదర్! నీవు చెప్తున్న దంతా గుడ్డివాడికి అద్దం చూపించినట్లే ఉంది. నీ ఫిలాసఫీకి కొదవలేదు గాని నీకు మాత్రం బుద్ధి లేదు. నీవు వట్టి మూర్ఖుడివి అంతే! అనింది నఫ్సె అమ్మారా. అలా అనడం అలీకి నచ్చ లేదు. అయినా ఓర్పు వహించాడు. నఫ్సె అమ్మారా - హా...హా..అని వెర్రిగా నవ్వుతూ అదృశ్యమయ్యింది. అంతటితో అలీ కల భగ్నం అయింది. అస్ర్ నమాజు సమయమౌతుంది. వుజూ చేసుకొని మస్జిద్‌కి బయలు దేరాడు అలీ.

ప్రతి రోజులానే ఈ రోజూ పిల్లలందరూ వచ్చారు. వారు ఎంతో ఉత్సాహంగా ఉన్నారు. ఇప్పుడు వారు అలీని ఎంతో ప్రేమిస్తున్నారు. ఎంతో గౌరవిస్తున్నారు. అతన్ని చూసి పారిపోవడం లేదు. అతనితో చనువుగానూ, దాపరికం లేకుండా మాట్లాడుతున్నారు. తమవాణ్ణిగా భావిస్తున్నారు. అతని ఆదేశాలను శిరసావహిస్తున్నారు. తన శ్రేయోభిలాషిగా భావిస్తున్నారు. అతను ఏది చెప్పినా తమ మంచి కోసమేనన్న గట్టి నమ్మకం వారికి కలిగింది.

అలీ పిల్లలతో చెప్పాడు. హజ్రత్ ఇద్రీస్ (అ) గారు కలంతో వ్రాసిన తొలి వ్యక్తి అని, సూర్యచంద్రనక్షత్రాల గురించి తలీసీలు చేసిన మొదటి శాస్త్రవేత్త అని మీరు విన్నారు కదా! ఇప్పుడు మీలో ఎవరు జర్నలిస్టు, శాస్త్రవేత్త అవ్వాలనుకుంటున్నారు. ఒకడు - నేను డాక్టర్ నవుతా... మరొకడు- నేను పోలీస్ నవుతా... ఇంకొకడు- నేను శాస్త్రవేత్త నవుతా...అని ప్రతి ఒక్కరూ వారికి ఉన్న అభిరుచులను తెలియ జేశారు. అల్లాహ్ మిమ్మల్ని మీ రంగాలలో విజయాన్ని ప్రసాదించుగాక! ఆమీన్. మీ అభిప్రాయం ప్రకారం ఆ స్థాయికి చేరుకోవ డానికి చదువు మీద శ్రద్ధ చూపాలా? వద్దా!? హజ్రత్ ఇద్రీస్ (అ) అంటే మీరందరికి ఇష్టం కదా!!? ఆయనలా మీరూ ఎందుకు కాకూడదు? "మేము ఇద్రీస్ (అ) గారిలా అవుతాము. ఆయన ఆడుగుజాడల్లో నడుస్తాం" అన్నారు పిల్లలు.

telgo.indd 21 3/2/11 11:44 AM



ఐపిసి ఆధ్వర్యంలో సన్మాన సభ

25-01-2011 వ తేదీ మంగళవారం నాడు ఐపిసి మేనేజ్‌మెంట్, సంస్థ ప్రారంభమై 33 ఏండ్లు పూర్తయిన శుభ సందర్భాన్ని పురస్కరించుకుని సంస్థలో పని చేసే కార్యకర్తలను సన్మానించే నిమిత్తం ఓ ఘనమైన సభను ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా ఫైసల్ జామిల్ గారు ప్రసంగిస్తూ ఐపిసి సేవలను శ్లాఘించారు. ఐపిసి జెనరల్ మేనేజర్ శ్రీ జమాల్ నాసిర్ షత్తీ గారు మాట్లాడుతూ "దైవ దాసులైన ప్రతి ఒక్కరికి దైవాన్ని పరిచయం చేసే బాధ్యత ముస్లిం అయిన ప్రతి ఒక్కరిపై ఉంది" అని గుర్తు చేశారు. సోదరులు అబ్దుల్లాహ్ గారి ఖుర్‌ఆన్ పారాయణంతో మొదలయి ఆసాంతం ఆహ్లాదకర వాతావరణంలో సాగిన ఈ కార్యక్రమం కార్యకర్తల సన్మానంతో ముగిసింది.

ధర్మ సేవ మనందరి బాధ్యత....

17వ పేజీ తరువాయి

బేడీలలో బంధీ అయి ఉన్నా అబూ మిహ్‌జన్ (ర) గారి మనసు లో ధర్మసేవ తపన మొదలైంది. అచ్చి వచ్చిన సుర్ణవకాశాన్ని చేతులారా చేజార్చుకుంటున్నానేనని బాధపడ్డసాగారు. అంతలో సాద్(రజి) గారి భార్య అటునుండి వెళ్తుండటం గమనించిన ఆయన "అమ్మా! దయచేసి నా బేడీలు తీయండి. సాద్ (రజి) గారి గుర్రం ఆయుధాలు నాకివ్వండి. నేను యుద్ధంలో పాల్గొంటాను. మరణిస్తే స్వర్గానికి చేరుతాను. బ్రతికితే నేను తిరిగి వచ్చి మళ్ళీ బేడీలు వేసుకుని బంధీనైపోతా"నని విన్నవించుకున్నారు.

ఆయన పడే ఆరాటాన్ని గ్రహించిన సాద్ గారి సతీమణి ఆయుధాలు గుర్రం తెచ్చి ఇచ్చి బేడీలు విప్పారు. అబూ మిహ్‌జన్ గారు యుద్ధంలో పాల్గొన్నారు. యుద్ధ – మైదానాన్ని పరిశీలిస్తున్న సాద్ (రజి) గారు ఆయన గుర్రంపై మరో వ్యక్తి స్వారీ చేసి, శత్రు సైన్యాన్ని చీల్చి చెండాటడం చూసి ఆశ్చర్య పోయారు. యుద్ధం ముగిసింది. విజయం విశ్వాసులకు వరించింది. అబూ మిహ్‌జన్ గారు తిరిగి వచ్చి మళ్ళీ గదిలో బంధీలై పోయారు. సాద్(ర) గారికి యుద్ధం గురించి వివరిస్తున్న సందర్భంలో తన గుర్రాన్ని వినియోగించిందెవరని ప్రశ్నించారు. సాద్(ర) గారి సతీమణి జరిగిందంతా వినిపించారు. సాద్(ర) ఇద్దరు వ్యక్తుల సహకారంతో అబూ మిహ్‌జన్ ఉన్న గదిలోకి , వచ్చి తన స్వహస్తాలతో బేడీలను విప్పారు. ధర్మ సేవ కొరకై నీలా పరితపించే వారిని ఇలా బంధించటం సమంజసం కాదు. రోజు నుండి నీవు ఎంత సారాయి త్రాగినా నేను నిన్ను శిక్షించ నని చెప్పారు. దానికి అబూ మిహ్‌జన్ బదులిస్తూ ఇన్ని రోజులు నేను సారాయి త్రాగితే శిక్ష పడేది. ఇక నుండి నాకు శిక్ష విధించబడదంటే; నేను కూడా అల్లాహ్ సాక్షిగా చెబుతున్నాను ఈ రోజు నుండి సారాయిని ముట్టుకోను.

ఈ సంఘటనలో అబూ మిహ్‌జన్(ర) గారు ఒక పాపం చేస్తూ వున్నా నేను పాపంచేసేవాడని కదా! నేను ధర్మ సేవ చేయకూడ దనీ అనుకోలేదు. అవకాశం లభించినప్పుడు ప్రాణాలను తెగించి ధర్మసేవ చేసారు. కావున మనలోని ప్రతి వ్యక్తిలో ఏదో ఒక లోపం వున్నప్పటికీ అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ తప్పులను సరిదిద్దుకోవటానికి ప్రయత్నిస్తూ ధర్మసేవ చేయాలి. దేవుడు ఎవరికి ఎలాంటి శక్తిని ప్రసాదించాడో దానిని ధర్మ సేవకై ఉపయోగించాలి. ధర్మసేవ చేయటానికి ప్రత్యేకంగా కొందరు పండితులు ఉన్నప్పటికీ, వారిని గౌరవిస్తూ వారితో సలహా సంప్రదింపులు జరుపుతూ వారు అందించే సూచనల మేరకు ధర్మ సేవకై నడుం బిగించాలి.

telgo.indd 22 3/2/11 11:44 AM



ఓ వర్గం స్వర్గంలో... ఓ వర్గం నరకంలో...

దైవ ప్రవక్త (స) ఇలా ప్రవచించారు: "ఏ వ్యభిచారీ - వ్యభిచారం చేస్తున్నపుడు విశ్వాస స్థితిలో ఉండడు. ఏ దొంగా - తాను దొంగతనం చేస్తున్నప్పుడు విస్వాసిగా ఉండడు. ఏ త్రాగుబోతు - తాను మద్యం సేవిస్తున్నంత సేపు విశ్వాసిగా ఉండడు. ఏ వ్యక్తీ- పట్టపగలు ప్రజలు చూస్తుండగా (వారిని నిస్సహాయుల్ని చేసి) దోపిడికి పాల్పడుతున్నంత సేపు అతడు విశ్వాసిగా ఉండడు. ఏ వ్యక్తీ- మోసగిస్తునంత సేపు విశ్వాసిగా ఉండడు. ఏ వ్యక్తీ- అన్యాయంగా ఒకరిని చంపుతున్నప్పుడు విశ్వాస స్థితిలో ఉండడు".

(బుఖారీ, ముస్లిం - అబూ హురైరా మరియు ఇబ్నె అబ్బాస్ (ర) కథనం)

అంటే, మానవ [illegible] వ్యభిచారం, దొంగతనం, దోపిడి, మదుసేవనం, మోసం, [illegible] వ్యక్తిని ఆర్పివేసే విష పవనాలు. ఈ పాపాలను ఒడి గడుతున్నప్పుడు మనిషి పూర్తి విశ్వాసిగా ఉండడు. ఆ సమయం, ఆ ఘడియ విశ్వాసం అతన్నుండి వేరయిపోతుంది. కుఫ్ర్ చీకటి. ఈమాన్ కాంతి. కాంతి అయిన ఈమాన్ కనుమరుగైనప్పుడు మనిషి చీకటి కార్యాలకు పాల్పడతాడు. ఒకవేళ అదే స్థితిలో గనక అతనికి మరణం సంభవిస్తే అంతకు మించిన దౌర్భాగ్యం ఏం కాగలదు చెప్పండి!? మరెవరికైతే మరణం - రుకూలో ఉన్నప్పుడు, సజ్దాలో ఉన్నప్పుడు, హజ్ ఉమ్రాలు నిర్వర్తిస్తున్నప్పుడు, సత్క్రియలు చేస్తున్నప్పుడు వస్తుందో వారెంత సౌభాగ్యవంతులో ఆలోచించండి! ఒక వర్గం స్వర్గంలో...! మరో వర్గం నరకంలో....!! ఎందులో చేరాలో, ఎవరిలా ఉండాలో మీరే నిర్ణయించుకోండి!!!

క్షీరాలు కావ్య అక్షరాలు



ఉచ్చరించకూడని ఒక్క అక్షరం

I

పాటించవలసిన 2 అక్షరాలు

WE

ఉండకూడని 3 అక్షరాలు

EGO

ఆచరించవలసిన 4 అక్షరాలు

LOVE

అలవర్చుకోవలసిన 5 అక్షరాలు

SMILE

అనుసరించవలసిన 6 అక్షరాలు

LISTEN

అవలంబించవలసిన 7 అక్షరాలు

EMPATHY

అనవసరమైన 8 అక్షరాలు

JEALOUSY

అనుక్షణం పెంచుకోవలసిన 9అక్షరాలు

KNOWLEDGE

అద్భుతంగా తీర్చిదిద్దే 10 అక్షరాలు

CONFIDENCE

